



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital




Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00




NARAYANA'S LANDMARK VICTORY IN JEE MAIN 2025
TOP 1000 Ranks in Open Category
AIR 207
DEVANK SAINI
APP NO: 250310193196
AIR 215
YASHVARDHAN H P
APP NO: 250310086593
AIR 237
TORATI BHARADHWAJ
APP NO: 250310599830
AIR 247
PALEM YOGGEISH REDDI
APP NO: 250310297452
AIR 252
SRI KARTHIK KOMMA
APP NO: 250310533930
AIR 268
SAI SUMEDH MANEPALLI
APP NO: 250310537719
AIR 271
ARANGI SATHWIK
APP NO: 250310276400
AIR 274
DESIREDDY MANIDEEP REDDY
APP NO: 250310234436
AIR 276
CHAITHANYA PARAMA SHIVAM
APP NO: 250310004909
AIR 281
MURARISETTY RUTHVIK MANI SAI
APP NO: 250310235648
AIR 284
NISHKA KANSAL
APP NO: 250310067324
AIR 285
PUSHTI MITTAL
APP NO: 250310203574
AIR 285
CHERYL SINGLA
APP NO: 250310001677
AIR 296
MANCHALA KRISHNA HARSHITH
APP NO: 250310726582
AIR 301
RITHVIK KALYANI
APP NO: 250310340256
AIR 305
POLI SAI MAHANTH REDDY
APP NO: 250310360604
AIR 312
AVANAGANTI ANIRUDH REDDY
APP NO: 250310474441
AIR 315
PRANAV RAVISANKAR
APP NO: 250310027942
AIR 320
KUSH AGGARWAL
APP NO: 250310180623
AIR 324
AYYAGARI SAI RAGHAVA KOWSIK
APP NO: 250310330050
AIR 326
LAKINENI SAI PRIYATAM
APP NO: 250310271942
AIR 327
GHANAPURAM SHWETHAN
APP NO: 250310487224
AIR 328
TALABATTULA MANOHAR
APP NO: 250310277857
AIR 337
KARANAM POORVAJ
APP NO: 250310159200
AIR 339
PRITHISH PAREKH
APP NO: 250310046340
AIR 347
SASWAT SAIPRASAD KAR
APP NO: 250310027628
AIR 360
KJ VENKATA RAGHUVEER
APP NO: 250310731239
AIR 367
ANSHUL BANSAL
APP NO: 250310448008
AIR 377
NAVINYA DAVANAND DESAI
APP NO: 250310335084
AIR 383
RAJIV ADITHYA SAI GORLE
APP NO: 250310633678
AIR 386
K NIKHIL
APP NO: 250310252827
AIR 388
NIKESH BALAKUMAR
APP NO: 250310058080
AIR 388
SUNKIREDDY MAHIDHAR REDDY
APP NO: 250310638121
AIR 390
UJJWAL ADITYA
APP NO: 250310641101
AIR 392
DIVYANSH AGRAWAL
APP NO: 250310027131
AIR 403
ARKA BANERJEE
APP NO: 250310078016
AIR 415
BHAVYA JETHANANDANI
APP NO: 250310637269
AIR 419
ADARSH KUMAR SINGH
APP NO: 250310056736
AIR 429
ARYAN ANARKAT
APP NO: 250310304434
AIR 441
SUDHARSHAN K R
APP NO: 250310001263
AIR 442
TRIPATHI AMEYA AJAY
APP NO: 250310287449
AIR 461
ADIVISHNU SUBRAMANYAM P
APP NO: 250310253544
AIR 466
B V DHANUSH
APP NO: 250310180447
AIR 481
POTNURU KARTHEEK
APP NO: 250310258815
AIR 483
NOEL DOMINIC BIJOY
APP NO: 250310026564
AIR 484
ISKA MAHESWARA REDDY
APP NO: 250310736979
AIR 486
PRATHAM ARORA
APP NO: 250310221957
AIR 494
K VENKATA ARAVIND KUMAR
APP NO: 250310254715
AIR 495
BOMMENA YASHWANT RAO
APP NO: 250310450208
AIR 502
G HIMESH RAGHAVA CHANDRA
APP NO: 250310107620
AIR 508
SETTIPALLI SHASHIDHARA REDDY
APP NO: 250310478395
AIR 510
MITHUL R
APP NO: 250310864785
AIR 513
T GOWTHAM VIJAY KASYAP
APP NO: 250310273593
AIR 521
BODALA ESWAR TANUJ
APP NO: 250310256780
AIR 530
V MADHU SRUJAN SARVAJITH
APP NO: 250310605371
AIR 541
G SASANKA MOULI
APP NO: 250310005441
AIR 549
GURURATNA UPADHYAY
APP NO: 250310293025
AIR 551
JIYA BANSAL
APP NO: 250310212605
AIR 560
POTHURAJU ABHINAV
APP NO: 250310286784
AIR 566
ALLE NAGA DHARANEESH REDDY
APP NO: 250310256044
AIR 573
PALEM KAVISH
APP NO: 250310297430
AIR 577
AARYAN TALLURU
APP NO: 250310614005
AIR 586
PABBATI CHANDRESH
APP NO: 250310127824
AIR 597
MANGIPUDI SAI RITHIK
APP NO: 250310641227
AIR 600
SHOUNAK DAS
APP NO: 250310077640
AIR 601
B VENKATA SIDDHARTHA REDDY
APP NO: 250310176697
AIR 616
VANGALA PRANEETH REDDY
APP NO: 250310144349
AIR 617
ADITYA TAGGAR
APP NO: 250310089445
AIR 622
RACHAPUDI SAI KRISHNA
APP NO: 250310241824
AIR 623
V M NAGA LAKSHMI RADHIKA
APP NO: 250310269170
AIR 626
ADITYA ANANT
APP NO: 250310663380
AIR 633
SATHINENI HASINI
APP NO: 250310249563
AIR 635
GOTTE SATHVIK
APP NO: 250310309194
AIR 650
BODEDDULA MEGHA SHYAM
APP NO: 250310647196
AIR 685
MALELA SAI SRIKAR GOUD
APP NO: 250310874861
AIR 691
MANCHIKATLA SATHWIK
APP NO: 250310640534
AIR 692
PRABHAS CHANDRA SINGH
APP NO: 250310023520
AIR 693
SUMIT RAVINDRA GAWADE
APP NO: 250310021591
AIR 705
MANDADI CHARAN TEJA REDDY
APP NO: 250311086275
AIR 706
BHARGAV AMUDALA
APP NO: 250310227110
AIR 712
SAKET VEMPALLI
APP NO: 250310265123
AIR 713
AADIT PANKAJ
APP NO: 250310358340
AIR 732
LAKSHYA JAIN
APP NO: 250310260917
AIR 734
TSEWANG NAMGYAL
APP NO: 250310006929
AIR 737
ANSH BANSAL
APP NO: 250310461954
AIR 744
AKKASANI BINDHU MADHAVI
APP NO: 250310312270
AIR 752
SATHVIK NARAYANAN
APP NO: 250310061512
AIR 754
VEGURU NITHIN REDDY
APP NO: 250310504535
AIR 767
SHREYAS KRISHNAN
APP NO: 250310003050
AIR 775
SHLOK BHARATKUMAR PATEL
APP NO: 250310262551
AIR 777
MOLAKALA JASWANTH REDDY
APP NO: 250310234900
AIR 786
SAKETH VEMPATI
APP NO: 250310334538
AIR 787
VEDIKA N GAONKAR
APP NO: 250310025354
AIR 795
ARYAN A
APP NO: 250310002133
AIR 797
SANIDHYA CHOUHAN
APP NO: 250310337878
AIR 799
GRANDHI JASWANTH SAI
APP NO: 250310504698
AIR 802
SANIDHYA SALUJA
APP NO: 250310216942
AIR 804
LACHAGARI SRINITH REDDY
APP NO: 250310304946
AIR 808
PRATEET NARAYAN RATH
APP NO: 250310142843
AIR 815
MARUPURU HEMANTH SAI
APP NO: 250310238300
AIR 827
J V PRASANNA ANJANEYA REDDY
APP NO: 250310911931
AIR 834
HET SHETH
APP NO: 250310587285
AIR 849
SIDDHARTH DINAKARAN
APP NO: 250310002704
AIR 867
GAMPA ROHITH
APP NO: 250310123684
AIR 874
RAJ ARYAN
APP NO: 250311193567
AIR 908
ADHYAAN AGGARWAL
APP NO: 250310189052
AIR 911
RAM SINGHAL
APP NO: 250310471823
AIR 926
SHIVAM GARG
APP NO: 250310284133
AIR 927
KOONA LIKHITHA SRI
APP NO: 250310479794
AIR 943
SHISHIR V SHETTY
APP NO: 250310012052
AIR 944
THOTTI LALITH KUMAR REDDY
APP NO: 250310835248
AIR 949
K VAASANTH VRISHINI VAAHANA
APP NO: 250310361961
AIR 951
DHRUV H VADODARIA
APP NO: 250310000069
AIR 955
P SRI SAI SIVA RAMA KRISHNA
APP NO: 250310902303
AIR 956
PRATHIT V PATIL
APP NO: 250310001448
AIR 961
DIVYANSH AGARWAL
APP NO: 250310720517
AIR 972
VIRAT SHUKLA
APP NO: 250310679063
AIR 978
DIPANJAN DEY
APP NO: 250310149924
AIR 980
KOTHA SHISHIR
APP NO: 250310307082
AIR 989
SANKET NAGAL
APP NO: 250310138024
NARAYANITES RULE
ALL CATEGORY RANKS IN 2025
13 Ranks in Top 10
99 Ranks in Top 100
625 Ranks in Top 1000
TOTAL NO. OF SELECTIONS 22315
SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice
Toll Free: 1800 102 3344
#YourDreamsAreOurDreams
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00



JEE MAIN 2025లో శ్రీచైతన్య ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 31 ర్యాంకులు

JEE MAIN 2025లో శ్రీచైతన్య ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 95 ర్యాంకులు

JEE MAIN 2025 Results

# తల్లిదండ్రులు గర్వపడే క్షణం!

## ఆలిండియా రెండు ఫస్ట్ ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య రెసిడెన్షియల్ ప్రోగ్రాములతో పోటీపడే విద్యాసంస్థ లేదు

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 300 కి 300 మార్కులతో పాటు 10 లోపు 4 ర్యాంకులు శ్రీచైతన్యవే




ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 31 ర్యాంకులు

Total Qualified Ranks for JEE Advanced 2025 **22,094** అందిన సమాచారం మేరకు

శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు 100లోపు 15 మంది

| RANK | NAME | APPL. NO. |
|---|---|---|
| 12 | SAURAV | 250310254844* |
| 22 | LAKSHYA SHARMA | 250310034153* |
| 31 | BANDARI RUSHMITH | 250310395238 |
| 32 | BHAVESH JAYANTHI | 250310269939 |
| 33 | UJJWAL KESARI | 250310008860* |
| 36 | PRADISH GANDHI S | 250310788252* |
| 39 | S SAI RISHANTH REDDY | 250310565519 |
| 41 | PRASANNA KS | 250310326957 |
| 43 | K MUNI SAI YADAV | 250310488636 |
| 44 | GORRE NITHIN REDDY | 250310551436 |
| 53 | U RAMA CHARAN REDDY | 250310288782 |
| 56 | ARNAV NIGAM | 250310026446 |
| 60 | SAMUDRA SARKAR | 250310179442* |
| 61 | SOHAN KALIDAS CHELEKAR | 250310202114* |
| 64 | B VIKRAM RAJA | 250310322700 |
| 66 | SHAGANTI THRISHUL | 250310500008 |
| 70 | LAXIBHARGAV MENDE | 250310248080 |
| 71 | D CHETAN RAO | 250310635984 |
| 73 | V PRAVAS REDDY | 250310253376 |
| 75 | P H S SURYA KARTHIK | 250310407861 |
| 76 | YASH KUMAR | 250310204405* |
| 81 | P PRANAYA SAI MUKESH | 250310608114 |
| 89 | ADITYA SINGH | 250310151728 |
| 91 | JAY AGARWAL | 250310122371* |
| 94 | V ESWAR KARTHIK | 250310236425 |
| 96 | SAKSHAM GARG | 250310026726* |
| 97 | RANVEER SINGH VIRDE | 250310790734 |

ALL-INDIA ALL CATEGORY RANKS BELOW TOP 10

| RANK | NAME | Appl No |
|---|---|---|
| 1 | VANGALA AJAY REDDY | 250310255592@ |
| 2 | THANDU YOGITHAA | 250310612207% |
| 3 | BANDARI RUSHMITH | 250310395238$ |
| 4 | V ESWAR KARTHIK | 250310236425@ |
| 5 | K MUNI SAI YADAV | 250310488636$ |
| 6 | B VIKRAM RAJA | 250310322700$ |
| 7 | SHAGANTI THRISHUL | 250310500008$ |
| 8 | LAXIBHARGAV MENDE | 250310248080$ |
| 9 | D CHETAN RAO | 250310635984$ |
| 10 | P H SAI SURYA KARTHIK | 250310407861$ |

@ EWS | % OBC NCL PWBD | $ OBC

| ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు | ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరి 100 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు |
|---|---|---|---|
| 31 ర్యాంకులు | 95 ర్యాంకులు | 98 ర్యాంకులు | 579 ర్యాంకులు |

శ్రీచైతన్య విద్యాసంస్థలు

FOR JEE MAIN & ADVANCED

www.srichaitanya.net

Scan the QR code for offer on JEE Courses

IIT-JEE & NEET LONG-TERM 2026

ADMISSIONS OPEN FOR NEET : 040 66 06 06 06

**HYDERABAD**
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

**VIJAYAWADA**
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666 9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

**VISAKHAPATNAM**
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP

# విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ కరవు

ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకుంటాయి. తమ కాలేజి గుర్తింపు ఉందని చెబుతారు. ఒకవేళ ఎవరైనా ఇంటర్ బోర్డులో గుర్తింపులేదని గుర్తు చేస్తే తమకు గుర్తింపు వస్తుందని కొంచెం ఆలస్యం అవుతుందని చెబుతారు. తరువాత ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలోరాష్ట్ర వ్యాప్తంగా ఉన్నకాలేజీ యాజమాన్యాలుప్రభుత్వం దగ్గరికి వెళ్లిఅనుమతి తెచ్చుకుంటున్నాయి. కొన్నికార్పొరేట్ కాలేజీలకు నాలుగు బ్రాంచ్‌లకు అనుమతి ఉన్నప్పటికీ 6 నుంచి 8 బ్రాంచ్‌లను కొనసాగిస్తున్నారు. వారి కార్పొరేట్ కాలేజీల్లో చదివించి వార్షికపరీక్షలను మాత్రం గుర్తింపు ఉన్నఏదో ఒక అనామకకాలేజీ నుంచి రాయిస్తున్నారు. ఈవిషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో వసూలు చేస్తున్న ఫీజులను అయితే పేద,మధ్యతరగతి వారు భరించ లేని పరిస్థితుల్లోఉంటున్నాయి. సాధారణంగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఏడాదికి రూ. లక్షనుంచి రూ. 4.50 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ లేకుండా కేవలం డే స్కాలర్‌గా కొనసాగే కాలేజీల్లో రూ.లక్షవరకు వసూలు చేస్తుండగా రెసిడెన్షియల్ విధానంలో కొనసాగే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అయితే ఏకంగా రూ. 4.50లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వాటిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ) బ్రాంచ్‌లనీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ అని, నీట్ అని, ఐఐటీ ఫౌండేషన్ అనేపేర్లతోకొనసాగిస్తూ లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారు. వాస్తవంగా అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజును మొదటిసంవత్సరం వారికి రూ.1960కాగా ద్వితీయ సంవత్సరం వారికి రూ.1990వసూలు చేయాలి. కానీ ఏప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా ఈఫీజులను వసూలు చేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

**పల్లాపు నాగమణీంద్ర**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలను కట్టడి చేయాల్సిన పర్యవేక్షణా అధికారులు సక్రమంగా వ్యవహరించకపోవడం మూలంగానే ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతోపాటు వివిధ ఎన్‌జీవో సంఘాలు విమర్శిస్తున్నాయి. గుర్తింపు లేకుండానే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ కొనసాగుతున్నప్పటికీ వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రైవేటు పాఠశాలలను స్థాపించడానికి అనుమతించిన తరువాత వాటికి గుర్తింపును ఇస్తేనే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గుర్తింపు రాకముందు నుంచేఅడ్మిషన్లను తీసుకుని పాఠశాలలను కొనసాగిస్తున్నారు. తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నప్పటికీ పలు ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌తోపాటు జూనియర్ కాలేజీలు సైతం గుర్తింపు లేకుండానే కొనసాగుతున్నాయి. అయితే ప్రైవేటు స్కూల్స్‌కి గుర్తింపు లేకున్నప్పటికీ అడ్మిషన్లను తీసుకుంటూ తమకు గుర్తింపు ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయనే విమర్శలున్నాయి. పలు విద్యార్థి సంఘాలు కూడా గుర్తింపు లేని ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూల్స్ సుమారు 4వేల నుంచి 5వేల ఉంటాయనేఅంచనా. వాటిలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే సుమారుగా 1500 వరకు ఉంటాయని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌గుర్తింపు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటాయి. అయితే వాటికి పాఠశాల విద్యశాఖ గుర్తింపు ఇవ్వక ముందే అడ్మిషన్లను తీసుకుంటున్నారు. దీంతో పాఠశాల కొనసాగుతూనే ఉంటుంది. ఆ తరువాత ఎప్పుడో గుర్తింపు వస్తుంటుంది. అలా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలు ఏమిటనేది డీఈవోలకు, ఎంఈవోలకు తెలుసు. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న విషయం సైతం ఎంఈవో, డీఈవోలకు తెలిసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు.. అధికారులు మిలాఖత్ కావడం వల్లనే ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42,901 ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 28వేలవరకు ప్రభుత్వ స్కూల్స్ ఉండగా.. మిగిలిన 12వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి.



ఇవన్నీ గుర్తింపు పొందిన పాఠశాలలు. 1వ తరగతి నుంచి 7వ తరగతివరకు గుర్తింపు ఇచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)కి ఉంటుంది. 8వ తరగతి వరకు గుర్తింపును ఇవ్వాలంటే రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ)కి అధికారం ఉంటుంది. ఇక 10వ తరగతి వరకు అనుమతి ఇవ్వాలంటే ప్రభుత్వం(పాఠశాల విద్య డైరక్టర్, కమిషనర్)కి అధికారం ఉంటుంది. హైదరాబాద్ మినహా జిల్లాల్లో మొదటి 1 నుంచి 7వ తరగతి వరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే మొదటి సంవత్సరం అనుమతి రాకపోయినప్పటికీ వారు అడ్మిషన్లను తీసుకుంటారు. ఎందుకంటే 7వ తరగతి వరకు వారికి కామన్ బోర్డు పరీక్షలు ఉండవు కాబట్టి.. అడ్మిషన్లను తీసుకుంటారు. ఒకటి, రెండు సంవత్సరాలు గడిచిన తరువాత అధికారులను ఏదోరకంగా మభ్యపెట్టి గుర్తింపును తెచ్చుకుంటారు. ఆ తరువాత 7నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అలా దరఖాస్తు చేసుకొని మరో ఏడాది, రెండేళ్లల్లో వారి స్కూల్‌లోని పిల్లలు 10వ తరగతిలోకి వచ్చేనాటికి పూర్తి స్థాయిలో 10వ తరగతి వరకు గుర్తింపును తీసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఎక్కువగా 10వ తరగతి వరకు అనుమతి కోసం ప్రైవేటుస్కూల్స్ దరఖాస్తు చేసుకుంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటిలో వెంటనే గుర్తింపు వచ్చేది కార్పొరేట్ స్కూల్స్‌కి, పెద్దస్థాయిలో స్కూల్‌ను ఎస్టాబిష్ చేసే వారికి గుర్తింపు వెంటనే వస్తుంది. మిగిలిన వాటికి ఏడాది లోపు. ఒక్కోసారి స్కూల్ ప్రారంభించిన తరువాత రెండో సంవత్సరంలో గుర్తింపు లభిస్తున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి ఏడాది కూడా సుమారు 400 నుంచి 500 వరకు కొత్తగా ప్రైవేటుస్కూల్స్ అనుమతికోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటన్నింటికీ అదేఏడాదిలో అనుమతి లభించదు. కానీ స్కూల్ ప్రారంభించుకోవడానికి వారికి పర్మిషన్ ఇస్తారు. పర్మిషన్ ఇవ్వడం వేరు. పాఠశాలకు గుర్తింపు ఇవ్వడం వేరు. కానీ పాఠశాలలను ప్రారంభించే యాజమాన్యాలు మాత్రం మాకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని చెప్పి స్కూల్‌ను ప్రారంభించి అడ్మిషన్లను తీసుకుంటూ ఉంటారు. ఇలా పర్మిషన్ లేకుండా కొనసాగే స్కూల్స్ వివరాలను ఒకరకంగా చెప్పాలంటే పాఠశాల విద్యాశాఖ అధికారుల దగ్గరకూడా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చనే అనుమానాలను పలుసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏడాదికూడా 10వ తరగతిలో అనుమతి ఇవ్వాలని పరీక్షలకు ముందు పాఠశాల విద్యాశాఖకు దరఖాస్తులు వస్తుంటాయి. వాటిని పరిశీలించి విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారిని 10వ తరగతి పరీక్షలకు అనుమతిస్తూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ప్రతిఏడాది జరుగుతుంటాయి. అయితే ఒక్కోఏడాది వాటి సంఖ్య మారుతూ ఉంటుంది. 2025-26లో కొత్తగా పాఠశాలలను ప్రారంభించడానికి అనుమతించాలని కోరుతూ సుమారు 500వరకు దరఖాస్తులు వచ్చినట్టు ఉన్నతాధికారులు చెప్పారు. ప్రైవేటు స్కూల్ కొత్తగా ప్రారంభించాలంటే ఉండాల్సిన మౌలిక వసతులు, ప్లేగ్రౌండ్‌తో పాటు టీచర్లు, బోధనేతర సిబ్బంది, భవనాలు తదితర వాటిన్నింటిని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించే సమయంలో ప్లేగ్రౌండ్‌ను ఎక్కడో చూపిస్తారు.. కానీ పిల్లలను అక్కడికిఒక్కరోజూ కూడా తీసుకెళ్లని పరిస్థితిఉంటుంది. అయినప్పటికీ అధికారులు పాఠశాలకు గుర్తింపును ఇస్తుంటారు. ఇక పాఠశాల ప్రారంభించిన తరువాత ఫీజుల విషయంలోనూ ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. ఒక్కోస్కూల్ ఒక్కోరకంగా ఫీజులను వసూలు చేస్తారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైనఫీజు, ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజుకార్పొరేట్, ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ స్కూల్స్‌లో మరోరకమైన ఫీజులుంటాయి. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ తమ నివేదికలను సమర్పించగా కమిటీప్రతి పాదనల మేరకు ఫీజులపై చట్టం చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టుఇప్పటికే ప్రకటించింది. అయితే వచ్చేవిద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఫీజుల చట్టం వస్తుందా? లేదా?అనే అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల పరిస్థితి మరోరకంగా ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇంటర్‌బోర్డు అనుమతి కోసం ప్రైవేటు, కార్పొ రేట్ కాలేజీలు దరఖాస్తు చేసుకుంటాయి. ప్రతిఏడాదిసుమారు 1500 నుంచి 1700వరకు గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకుంటాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో పలు సర్టిఫికెట్లను సమర్పించాల్సిఉంటుంది. ప్రభుత్వం (ఇంటర్‌బోర్డు) సూచించిన అన్నిరకాల పత్రాలను సమర్పిస్తేనే ఇంటర్ బోర్డుప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపును ఇస్తుంది. అయితే గత నాలుగేళ్లుగా ఫైర్‌ఎన్‌వోసీ లేకపోవడంతో సుమారు 450ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు అనుమతి ఇవ్వడంలేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వం దగ్గరకువెళ్తుండటంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకొని వారికి అనుమతి వస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ●

# అంతుబట్టని వ్యూహం

తమిళనాడు

దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో తమిళనాడు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. మరీ ముఖ్యంగా డిఎంకె ఆధ్వర్యంలోని స్టాలిన్‌ప్రభుత్వం కేంద్రంపై ఒంటి కాలిపై లేస్తోంది. నీట్ అమలు పైనా, త్రిభాషా సూత్రం అమలు పైనా, నియోజకవర్గాల పునర్విభజన అంశంలోను కేంద్రంపట్ల స్టాలిన్ తీవ్రవ్యతిరేకతతో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రాల స్వయంప్రతి పత్తిని పరిరక్షించుకునేందుకు ఏకంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసారు. గతంలో అంటే తన తండ్రి ఎం కరుణానిధి కాలంలో కూడా ఇలాగే కమిషన్లు వేసారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పెత్తనంపెరుగుతోందని, అదితమిళనాడుపై పెత్తనం ఎంతమాత్రం వీలుకాదని తెగేసి చెపుతున్న స్టాలిన్ తమిళనాడుకు స్వయంప్రతి పత్తిని సాధించే దిశగా అడుగులువేసారు. రాష్ట్రాల హక్కులను ప్రస్తుత కేంద్రం హరించివేసే పరిస్థితులు అలుముకున్నాయని స్టాలిన్ హెచ్చరించారు. రాజ్యాంగంలోనినిబంధనలు పునఃసమీక్షించాలని కేంద్ర రాష్ట్ర సంబంధాలపై అమలులో ఉన్న విధానాలు చట్టాల సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. కేంద్రరాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలే కాని ఒకరిపై ఒకరు పెత్తనం ఆధిపత్యం చెలాయిస్తే రాష్ట్రాల హక్కులు నిర్వీర్యమైపోతాయన్న భావన ఆయన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కేంద్రరాష్ట్రాల మధ్య సమతూకం దెబ్బతింటున్నదని ఆందోళనఆయనలో కనిపించింది. 1969లో కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జస్టిస్ రాజమన్నార్ అధ్యక్షతన కమిటీవేసారు. ఇలా 1983లోజస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్, 2007లో జస్టిస్ మదన్‌మోహన్ పూంఛీ కమి షన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై అధ్యయనం చేసి సిఫారసులు చేసాయి. ఇప్పుడు స్టాలిన్‌కూడా తన తండ్రిబాటలోనే నడిచారు. కేవలం ఇదొక్కటే కాదు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవితో ఉన్నఅభిప్రాయబేధాలు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గవర్నర్‌కు పంపించిన పది బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై ఆయన తీవ్రంగా విభేదిస్తున్నారు. ఇదే విషయమై సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన స్టాలిన్ సర్కారుకు భారీఊరట లభించిందనే చెప్పాలి. రాష్ట్రపతికి పం పించిన గవర్నర్ బిల్లులను మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే వాటిని ఆమో దించినట్లుగానే పరిగణించాల్సి ఉంటుందని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు ప్రతిఅందిన వెంటనే గవర్నర్‌వద్దపెండింగ్‌లో ఉన్న పది బిల్లులపై స్టాలిన్ సర్కారు గజిట్ నోటిఫికే షన్ జారీచేసి చట్టరూపంలోకి తెచ్చేసింది. బహుశా దేశచరిత్రలో గవర్నర్ ఆమోదం లేకుండా బిల్లులను చట్ట రూపంలోకి తెచ్చిన ఘనట స్టాలిన్‌దే కావచ్చు. నిజానికి ఈ పది బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపించినా గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అది చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తేల్చింది. వాటికి గవర్నర్ ఆమోదం లభించినట్లుగానే పరిగణిస్తున్నట్లు పేర్కొంటూ రాజ్యాంగంలోని 142 అధికరణం కింద తనకు సంక్రమించిన విశేషాధికారాలతో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తీర్పు ప్రతి అందుబాటులోకి వచ్చిన వెంటనే స్టాలిన్ ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. సుప్రీం తీర్పు ఆధారంగానే వాటికి చట్టరూపం కల్పిస్తున్నట్లు కూడా వివరించింది. వీటిలో తమిళనాడు వర్సిటీలు, ఫిషరీస్ వర్సిటీ, వైస్‌ఛాన్సలర్ల బిల్లులు వంటి కీలక బిల్లులు ఉన్నాయి. స్టాలిన్‌సర్కారు ఈ అంశంలో సఫలీకృతం అయిందనే చెప్పాలి. ఇక పునర్విభజన అంశానికివస్తే మొత్తం బిజెపి యేతర రాష్ట్రాలను ఏకంచేసే పనిలోపడ్డారు స్టాలిన్. ఇందుకోసం ఒక సమావేశమే నిర్వహించారు. ప్రత్యేకించి ఒక న్యాయకమిషన్‌నే ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా సూచనలు తీసుకునేందుకు నిర్ణయించారు. సమావేశానికి బిజెపి యేతర పార్టీల సీఎంలు, నాయకులు పలువురు రావడం స్టాలిన్‌కు మరింత బలం పెంచింది. కుటుంబ నియంత్రణ పాటించడంవల్ల దక్షిణాది లో జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే నియోజకవర్గాలు తగ్గిపోతాయని, తద్వారా పార్లమెంటులో దక్షిణాదిరాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గుతుందని, ఆపై కేంద్రం తన ఇష్టానుసారం వ్యవహరించే వీలు మనమే కల్పించినట్లవుతుందని స్టాలిన్ వాదించారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా మనమే పోరాడాలంటూ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ఇలా వరుసవెంబడి కేంద్రంపై పోరాడుతున్న స్టాలిన్‌రాజకీయ వ్యూహాన్ని ఎవ్వరూ అంచనా వేయలేకుండా ఉన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు రానున్న తమిళనాడులో మళ్లీ డిఎంకె పాలనాపగ్గాలు చేపట్టేవిధంగా ఆయన తన నాయకత్వ పటిమను చూపిస్తున్నారనేది వాస్తవం. అందుకోసం ఇప్పటి నుంచే ప్రజల్లో తన స్థానం సుస్థిరపరుచుకునేందుకు కొత్తకొత్త వ్యూహాలన్నీ అమలు చేస్తున్నారు. ఎఐఎడిఎంకె బిజెపితో పొత్తులు పెట్టుకోవడంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎఐఎడిఎంకెతో కలిసి పోటీ చేస్తుందని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే ఏర్పాటు ఖాయంఅన్న అమిత్‌షా వ్యాఖ్యలకు కౌంటర్‌ఇస్తూ దేశంలో ఎక్కడైనా షా వ్యూహం చెల్లుబాటవుతుందేమోకాని తమిళనాడులో ఏ షా వచ్చినా చెల్లుబాటు కాబోదని, మళ్లీ అధికారంలోకి వచ్చేది కూడా డిఎంకె పార్టీయేనంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేసారు. ఇలా చెప్పుకుంటూ పోతుంటే స్టాలిన్ ఎన్నికల కోసం కేంద్రంపై నిత్యం పోరాటంచేస్తున్నట్లుగా అంతుబట్టని వ్యూహంతో వెళుతున్నారని స్పష్టం అవుతోంది. అయితే ఇలా కేంద్రంపై దూకుడు ప్రదర్శించిన రాష్ట్రాలు గడ్డుపరిస్థితులు ఎదుర్కొన్న సందర్భాలు చరిత్రలో లేకపోలేదు. గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని స్టాలిన్ ముందుకు వెళితే ఆయన అనుకుంటున్నట్లు మళ్లీ అధికారం ఆయనే చేపట్టవచ్చునేమో. ●

**ఎ.వి.వి ప్రసాద్**



స్టాలిన్

# అంతర్యుద్ధంతో అట్టుడికిపోతున్న సూడాన్

సూడాన్


ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న అతిచిన్న పేద దేశంలో అంతర్యుద్ధం రగులుతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దేశంలోని అంతర్యుద్ధం రెండు వర్గాల మధ్య కాకుండా రెండు గ్రూపుల మధ్య పోరుగా మారుతోంది. ఐదుకోట్ల జనాభా ఉన్నఈ చిన్నదేశం వాస్తవవానికి ప్రపంచంలోని పేదదేశాల్లో ఒకటి. ఈజిప్టు, లిబియా, ఛాద్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణసూడాన్, ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో మిలిటరీ కమాండెంట్‌కు రెబెల్ గ్రూపులకు మధ్య నడుస్తున్న పోరులో అమాయక పౌరులు చనిపోతున్నారు. గడచిన రెండేళ్లుగా జరుగుతున్న ఈ పోరులో మొత్తం 29,600 మందికిపైగా చనిపోయారు. 2023 ఏప్రిల్‌నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న ఈపోరు ఏ దశగాసాగుతుందన్నది అంతుబట్టకుండాఉంది. ఈ దాడుల వల్ల సుమారు కోటి 30లక్షల మందికి పైగాపౌరులు సూడాన్‌ను వదిలిపొరుగు దేశాలకు వలసలు వెళ్లిపోయారు. తాజాగా గడచిన రెండు రోజుల్లోనే 300 మందికిపైగా పౌరులు మరణించినట్లు ఐక్య రాజ్యసమితి ధృవీకరించింది. ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్‌ప్రాంతంలోని జామ్జమ్, అబూషాక్ శిబిరాలపై దాడులు చేసాయి. మృతుల్లో పది మంది అంతర్జాతీయ పునరావాస సాయం కేంద్రానికి సంబంధించినవారు కూడా ఉన్నారు. ఈ శిబిరాల్లో జరిగినకాల్పుల్లో చనిపోయిన వారిలో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎఫ్ దాడుల కారణంగా ఒక్క ఈవారంలోనే 80వేల కుటుంబాలు తరలివెళ్లిపోయాయి. సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆర్‌ఎస్‌ఎఫ్ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణతో ప్రారంభమైన ఈ అంతర్యుద్ధానికి ఇప్పట్లో ముగింపు ఎక్కడా కనిపించడంలేదు. ఒకదశలో రెబెల్‌గ్రూప్ రాజధాని ఖర్టూమ్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. అయితే ఆర్మీ తిరిగి పట్టుబిగించడంతో ఖర్టూమ్‌ను తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. వాస్తవానికి ఆఫ్రికా దేశాల్లో తరచూ ఈ అంతర్యుద్ధాలు మామూలే. మిలిటరీ తిరుగుబాట్లు ఈదేశాల్లో సర్వసాధారణం. కేవలం పదవీకాంక్ష ప్రబలిపోతుండటం వల్లనే ఇలా తిరుగుబాటు ధోరణి ప్రబలిపోతున్నదని చెప్పవచ్చు. ఇప్పటికీ ఎరిత్రియా, ఇథియోపియా, దక్షిణసూడాన్ దేశాల్లో ఇదే పరిస్థితి. కేవలం ఆధిపత్యంకోసమే జరుగుతున్నఈయుద్ధం రానురాను రక్తపాతం సృష్టిస్తోంది. గతంలో 2018/ 19లో ఇలాగే జరిగిన తిరుగుబాటుతో ఆనాటి అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్‌ను గద్దె దించి అప్ప టినుంచి సైనికపాలనకు శ్రీకారం చుట్టారు. ఆర్మీ లోని అబ్దేల్ ఫట్టా అల్ బుర్హాన్ బాధ్యతలుచేపట్టి పాలన సాగిస్తున్నారు. ఇదేప్రభుత్వంలో కొనసా గిన ఆర్‌ఎస్‌ఎఫ్ మహమ్మద్ హందాన్ హెడిటి డగాలో అబ్దేల్ ఫత్తాపై తిరుగుబాటు ప్రకటించారు. దీనితో సూడాన్ సాయుధశక్తులు ఎస్ ఎఎఫ్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ ఆర్‌ఎస్‌ఎఫ్‌లు ఒకరిపై ఒకరు తలపడుతూ వస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి ఆహారం, హెల్త్, ఛైల్డ్‌కేర్‌వంటి కీలక రంగాల్లో సేవలందిస్తున్నారు. వీరిపైనా ఆర్మీ, ఇటు తిరుగు బాటుదళం రెండూకూడా ఆంక్షలు ప్రకటించడంతో ప్రజలకు సాయంఅందడంలేదు. నిజానికి 2023 అక్టోబరులో మాజీ ప్రధాని అబ్దల్లా హాందోక్ నేతృత్వంలో ఒక కేర్ టేకర్ ప్రభుత్వం ఏర్పడింది. తఖద్దమ్‌గా పిలుస్తున్న ప్రభుత్వం ముందు తటస్తంగానే వ్యవహరించినప్పటికీ ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎఫ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో తిరిగి యధాస్థితికే రావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. లక్షలాది కుటుంబాలు పొరుగు దేశాలకు వలసలు పోతున్నారు. రెబెల్‌గా మారిన ఆర్‌ఎస్‌ఎఫ్ తాము సమాంతర ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. తమకు పట్టు ఉన్నప్రాంతాల్లో ప్రజామోదయోగ్య పాలన అందిస్తామంటూ ఆర్‌ఎస్‌ఎఫ్ అధినేత డాగోలా చెపుతూ వచ్చారు. తకద్దమ్‌లోని కొందరు వచ్చి ఈ ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రభుత్వంలో కలిసిపోయారు. మాజీ ప్రధాని ఏర్పాటుచేసిన తకద్దమ్ మాత్రం ఈ సమాంతర ప్రభుత్వాన్ని తాము గుర్తించడంలేదని, తీవ్రంగా వ్యతిరేకించింది. దేశభవిష్యత్తు దృష్ట్యా ఈ అంతర్యుద్ధం ముగించాలని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ప్రణాళికలతో ముందుకువెళ్లాలని సివిల్ సొసైటీగ్రూపులు పేర్కొంటున్నాయి. ఇప్పటికీ మిలిటరీ ఆంక్షల మధ్యనే సూడాన్‌ప్రజలు జీవిస్తున్నారు. కేవలంఆధిపత్యం కోసంసూడాన్‌లో అమాయక పౌరులు బలయిపోతున్నారు. వందలకు వందలమంది శిబిరాల్లోనే చనిపోతున్నారు. అటు మిలిటరీ, ఇటు ర్యాపిడ్‌సపోర్టు ఫోర్సెస్ మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్యపోరు సూడాన్ భవిష్యత్తును నాశనం చేస్తున్నదన్న భయాలు ఆదేశ ప్రజలను పీడిస్తున్నాయి. ఇప్పటికే అబ్యై ప్రాంతంకోసం దక్షిణసూడాన్, సూడాన్ దేశాలు అలుపెరుగని పోరాటంచేస్తున్నాయి. సాయుధ గ్రూపులు గ్రామస్తులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో సుమారు 55మంది చనిపోవడం మరో 65మంది గాయపడటం జరిగింది. వీరిలో ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళ సభ్యులు కూడా ఉన్నారు. తెగలమధ్య ఈ ప్రాంతంలో జరుగుతున్నదాడులు మామూలైపోయిందని ఆప్రాంత నాయకులు చెపుతున్నారు. రానురాను సూడాన్ పరిస్థితి చూస్తుంటే ఇపుడు మరో ఉక్రెయిన్ మాదిరిగా తయారైంది. రెండేళ్ల నుంచి జరుగుతున్న ఈ యుద్ధానికి ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. అటు రెబెల్‌గ్రూపు, ఇటు మిలిటరీప్రభుత్వం రెండూకూడా భీష్మించుకుని కూర్చున్నాయి. దీనితో ఈ రెండుగ్రూపుల మధ్య ఇప్పుడు అమాయక పౌరులు బలయిపోతున్నారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి, అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్‌లాంటి అగ్రరాజ్యాలు సూడాన్ పరిస్థితిని పరిశీలించి జోక్యంచేసుకుని నయాన్నోభయాన్నో ఈఅంతర్యుద్ధానికి ముగింపు చెప్పకపోతే ప్రపంచ చిత్రపటంలో సూడాన్ అంతరించిపోయేప్రమాదం కూడాలేకపోలేదు. ●

**గన్ని మోహన్**



అబ్దుల్‌ఫత్తే

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరకాయలో నెయ్యిలాంటిదే!



డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనల ననుసరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ, ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మన దేశంలో కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈదేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకోబడి ఎన్నికల యజ్ఞంలో పాలు పంచుకుని తమను పాలించే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే. ఈక్రమంలో సదరు చట్టసభల్లో మెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయ పార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషిచేయాల్సిందే. ప్రజాస్వామ్య స్ఫూర్తి తోడుగా చట్ట సభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్ట సభల లోపలా, బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్ట సభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలోవున్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభానుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధాన పరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాల నిష్పక్షపాత అమలు కోసం అధికార పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడ అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు. డెబ్భై ఐదుసంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూ.పి.ఎ, నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో, విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను, విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలు పరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో వున్నా అధికార పక్షం, విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతి కోవిదుడూ, అత్యంత సమర్థుడైన నేత యైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ వున్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తి పొడుపులతో, దిమ్మ తిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయసభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలు సందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. ప్రతిపక్షం గొంతు నొక్కడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం కాదా? శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతు నొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలుపుతోంది.



గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శత్రువుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్ర పూరిత ఆరోపణలతో ఆమెను పార్ల మెంట్ నుండి బహిష్కరించడం, మహిళా రెజ్లర్ల పై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు, మణిపూర్ మారణహోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్ పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం, అందులోపాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీచేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపై ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మౌన మునులుగానే కొనసాగడం. ఎదురు దాడులకు దిగడంతో పాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి, భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశ పరువు ప్రతిష్టలకు భంగం కలిగే ప్రమాదమున్న నేపథ్యం లో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం. తదనంతరం ఏ చర్చా లేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేక చట్టాలను జారీచేస్తుండడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్భై ఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో వున్నా, విపక్షంలోవున్నా ఈదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లూ రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమే కేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్చలను కొనసాగించాల్సిందే. ఐతే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృధాచేయరాదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం నేటి వరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్‌చేయకుండా, చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్నిపాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేత పత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గతపదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలువ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా, ఆర్థికాభివృద్ధికి ఆరో ప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గత పదేళ్లలో భారీమొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణల పై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేముసిద్ధమే. మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం, ఆసవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణల పై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే. ఫలితమేదైనా నేడు మన దేశపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్షపార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాలు శాసన సభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00

మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల 6లో
ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం
హోంమంత్రి వంగలపూడి అనిత 7లో

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి



## వర్క్‌ఫ్రం హోం ద్వారా ఇతర ఆర్థిక అర్జనావకశాలు

### కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటు, డిసెంబర్ 2025 నాటి లక్షన్నర సీట్లు

### మరింత చేరువగా ఆధార్ సంబంధిత సేవలు

### మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలుకు రూ.20కోట్లు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి విద్యార్హతలున్న మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎంతో మంది చదువుకున్న స్త్రీలు ఇంటికే పరిమతమవుతున్నారన్నారు. వారు గృహిణులుగా ఇళ్లలో మిగిలిపోకూడదని,వారికి వర్క్ ఫ్రం హోం ద్వారా మంచి ఆర్థిక అర్జన అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు అన్వేషించి అన్ని అవకాశాలు కల్పించాలనుకుంటున్నట్లు "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు.రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్‌ల అభివృద్ధి గ్రామాలు, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సూచించారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్ లైన్ విధానంలో పని చేసి ఉపాధి పొందుతారన్నారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని కుటుంబ వ్యవహారాలు, బాధ్యతల వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారని వారికి అవకాశాలు కల్పిస్తే ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని సీఎం అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి లక్షన్నర సీట్లు అందు బాటులోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరిం చారు. ఒక్కో సీటుకు 50నుంచి 60 చదరపు అడుగుల విస్తీర్ణం అవస రమని ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంత మంది వర్క్ ఫ్రం హోమ్‌లో పని చేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని సీఎం సూచించారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని అధికా రులను సీఎం ఆదేశించామన్నారు. ఆప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. ఏపీ మిషన్ కర్మయోగి కార్యక్రమంపై కీలక సమాచారం వెల్లడించారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో ప్రభుత్వం అక్టోబర్ నెలలో ఒప్పందం చేసుకుంది. ఏపీ కెపాసిటీ బిల్డింగ్ పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల నైపుణ్యాభివృద్ధిపై ప్రభు త్వం దృష్టి సారించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష. ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు, విద్యుత్ ఉండాలి. యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనేది మా విధానం. పీ4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం.రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సరికొత్త విధానాలు తెచ్చాం. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు మంచిఫలితాన్ని ఇస్తోంది. ఆగస్టునాటికి 5లక్షల బంగారు కుటుంబాలను పీ4 పరిధిలోకి >>6



సాయి మనోజ్ఞ



అజయ్ రెడ్డి

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో

# తెలుగు విద్యార్థుల హవా

### ఎపి నుంచి ఒకరు, తెలంగాణ నుంచి ముగ్గురుకి100 పర్సంటైల్

### 24 మందికి 100 పర్సంటైల్

### ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ

### మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్

### ఈ నెల 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్‌ఐటీలతోపాటు ట్రిపుల్ ఐటీల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2025 తుదివిడత పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 24 మంది 100 పర్సంటైల్ సాధిస్తే రెండు తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండగా.. ఒకరు ఆంధ్రప్రదేశ్ వారున్నారు. జేఈఈ మెయిన్-2025 తుదివిడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్‌ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం >>6



# జివిఎంసి మేయర్ పీఠం కూటమిదే

### నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

**విశాఖపట్నం ఏప్రిల్ 19;** అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలనే పంతాన్ని నెగ్గినందుకు ఆ పార్టీ నాయకులు జీవీఎంసీ గేటు వద్ద ఆనందంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.ముందుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.నగర మేయర్‌పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారు . ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారు.ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనది, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగాగానీ లేరు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించడమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రిసైడింగ్ ఆఫీసర్‌ని కలిసిన వైసీపీ నేతలు 27 మంది సభ్యులకు విప్ >>6

## ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

### యాజమాన్యం వేధింపులే కారణమంటున్న బంధువులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకాలం రేపింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీరామ్ దత్త ప్రణీత్ (24) అనే విద్యార్థి సంగివలస లో గల ఎన్.ఆర్.ఐ వైద్య కళాశాలలో చదువుతున్నాడు. అయితే కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థులు బంధువులు తెలిపినవివరాల ప్రకారం కళాశాలలో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష ప్రారంభం >> 6

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై దాడి

### ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

### బెంగళూరు పోలీసులు నేరస్తుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** బెంగళూరులో కర్ణాటక బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై ఆయన ఛాంబర్‌లో ఓ వ్యక్తి అక్రమంగా ప్రవేశించి పలుమార్లు రాడ్డుతో దాడి చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వాంకానాథ్‌రెడ్డి,వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్,సభ్యులు తీవ్రంగా >>6



శనివారం మీడియాతో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

# గోశాల గోవులను ఒంగోలులో అమ్మేశారు

### గత ఐదేళ్లపాలనలో అవినీతిపై ఎసిబి విచారణ కోరతాం

### టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తల్లితో సమానంగా టిటిడి ఆదీనంలోని తిరుపతి ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణ చేస్తున్నామని, గోశాలపై కోర్టులో పిల్ దాఖలుచేస్తామని కొందరు ఫోన్‌లు చేస్తున్నారని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. టిటిడి గోశాలపై కేసులు నమోదు చేయాలని భావిస్తున్న వారికి తాను ఒకే సూచనచేస్తున్నానన్నారు. టిటిడిలో గత ఐదేళ్ళ పాలనలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తిసహకారం అందిస్తామని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. గతంలో గులాబీరంగు వజ్రంపై కోర్టులో కేసు వేస్తే ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టిటిడిలో ఎలాంటి అవినీతి జరగలేదని తాను హామీఇస్తున్నానని చైర్మన్ వెల్లడించారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్‌కుమార్, అఖిల భారత గోసంరక్షణ ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్‌తో కలసి పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, మంచినీరు. పరిశుభ్రత, అవసరమైన వైద్యం, గోశాలలో గోవులు, పేయదూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని సంచలనం వెల్లడించారు. గత పదినెలల్లో గోశాలలో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా గ్లోబల్ ప్రచారం,డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదన్నారు. 2023-24లో టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అముకున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. గత గోశాల సంచాలకుడు డాక్టర్ హరినాథరెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్‌లాగా భావించి భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలు స్తోందన్నారు. ఎవరినీ గోశాలలోకి రానీయకుండా నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యు లను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన అవకతవకలపై ఏసిబి విచారణ కోరుతామని చైర్మన్ నాయుడు తెలిపారు.బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గోశాలలో గోవుల సహజమరణాలపై అసత్య ప్రచారంపై టిటిడి ప్రతిష్టను పలుచనచేయడం మంచిదికాదన్నారు. హరినాథరెడ్డి దుర్మార్గుడని, పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యుడుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు,గడ్డి ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గోవులు ప్రసవమయ్యాక గోవులు ఏమయ్యాయో టిటిడిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. గోశాలను వివాదం చేయొద్దని ఆయన కోరారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

### తొలివేటు మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పైనే




**తిరుమల,ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకానుకల ద్వారా వేతనాలు అందు కుంటూ,సౌకర్యాలు పొందుతున్న అన్యమత >>6

# దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్‌షా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. దాని వల్ల మరో 40-50 ఏళ్ల జీవించి,దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి, నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను అని చెప్పారు.'నేను ఎలాంటి అల్లోపతి మందులు ఇన్సులిన్ తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహావెయిట్ లాస్ జర్నీలో నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం, వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం >>6

## ఢిల్లీలో కూలిన భవనం: 11 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది.

శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహ్‌సీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు.

మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్



**విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కేసులో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ ముగిసింది. శనివారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ని గత8 గంటలుపాటు అధికారుల బృందం ప్రశ్నించింది. మాజీ ఎంపీవిజయసాయిరెడ్డి ఇంట్లో రెండు దఫాలుగా జరిగిన చర్చలపై ఆయన్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం స్వల్ప భోజన విరామం అనంతరం అధికారులు మళ్లీ విచారణ కొనసాగిస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని సిట్ చీఫ్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలోని బృందం ప్రశ్నిస్తోంది. రాజ్ కసిరెడ్డి, అవినాష్ , చాణక్యరాజ్‌లతో సంభాషణలపై అతడిని ఆరా తీసినిట్లు సమాచారం మద్యం పాలసీపై జరిగిన సంభాషణలపైనా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఆదాన్ డిస్టిలరీ, డీకార్ట్‌కు రై.100 కోట్ల రుణం ఇప్పించడంలో మిథున్‌రెడ్డి పాత్రపై సిట్ ఆరా తీసింది. మద్యం పాలసీపై ప్రైవేటు వ్యక్తులతో ఎందుకు చర్చించారని అడిగింది. అంతేకాకుండా శుక్రవారం విజయసాయిరెడ్డి వెల్లడించిన వివరాల ఆధారంగా మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణంలో రాజ్‌కసిరెడ్డితో పాటు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఉన్నారని విజయసాయిరెడ్డి బహిర్గతం చేశారు. నిన్న సిట్ విచారణకు హాజరైన వైఎస్సార్సీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి, విచారణ ముగిశాక మీడియాకు కీలక వివరాలు వెల్లడించారు. జగన్ జమానాలో మద్యం కుంభకోణం ద్వారా భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక రాజ్ కసిరెడ్డితోపాటు మిథున్‌రెడ్డితఉన్నారని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం >>6



## చక్రం తిప్పింది విజయసాయే

### వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డే చక్రం తిప్పారని రాజ్యసభ సభ్యులు, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి >>6

## మద్యం కుంభకోణంతో సంబంధం లేదు



### చరిత్ర బయటపెడతా రాజ్ కసిరెడ్డి

**విజయవాడ.ఏప్రిల్19,ప్రభాత వార్త ప్ర తినిధి :** మద్యం కుంభకోణంతో తనకు >>6

# రైతులు డ్రోన్ వినియోగానికి సిద్ధంకావాలి:కలెక్టర్ చదలవాడా నాగరాణి



**భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
డ్రోన్ కొనుగోలుకు రైతు గ్రూపులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు, డ్రోన్ గ్రూపు సభ్యులు కన్వీనర్, కో కన్వీనర్ లతో సమావేశమును నిర్వహించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రూ.10 లక్షల ఋణమును అందజేస్తుందన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు గ్రూపులు కట్టవలసిన ఐదు లక్షలు బ్యాంకులో జమ చేస్తే, మరో ఐదు లక్షల రూపాయలు బ్యాంకులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలలో నాలుగు శాతం వడ్డీతో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇన్స్టాల్మెంట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. డ్రోన్ కొనుగోలు సమయంలో ఒక సంవత్సరం ఇన్సూరెన్స్ 30 వేలు చెల్లిస్తే రెండు సంవత్సరములు అదనపు వారంటీ ఉంటుందని తెలిపారు. ఈ అదనపు అవకాశమును రైతులు సద్వినియోగం చేసుకొని ఈ గ్రూపును వృద్ధి చేసుకొని ఆదాయాన్ని పొందాలన్నారు. రైతుల గ్రూపులను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా తక్షణం ఎకౌంట్లోను ప్రారంభించి లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంలో గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ డ్రోన్ యూనిట్ తో పాటు జనరేటర్ తో కలిపి అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం పెరేడ్ గ్రౌండ్ నందు డ్రోన్ పై చేయించి డ్రోన్ పనితీరును జిల్లా కలెక్టర్ అన్ని గ్రూపుల వారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంలో వారి సందేశాలకు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, డి డి ఎం నాబార్డ్ టి.అనిల్ కాంత్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఎంఏవోలు, గ్రూపు సభ్యులైన కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కు.... స్వచ్ఛందంగా..





స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తిగా నిలిచిన నేతలు అధికారులు. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి భీమవరం కలెక్టర్ చదలవాడ నాగరాణి. రోడ్లు శుభ్రపరిచి మురుగు కాలువలు బాగు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి జనానికి స్ఫూర్తిగా నిలిచారు.
ప్రభాతవార్త డస్క్








వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టవోయ్.... అన్న గురజాడ మాటను... బాటగా చేసుకున్న నాయకుడు మంత్రి నిమ్మల రామానాయుడు. స్టిల్స్ ఇవ్వకుండా స్కిల్ చూపించే నేత. ఏ పనిలోకైనా స్వచ్ఛందంగా ఇలా దూకేస్తారు. పాలకొల్లు ప్రభాతవార్త

# పాలకొల్లులో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు.



**ప్రభాతవార్త పాలకొల్లు :**
పాలకొల్లులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ప్రజల అభివృద్ధి ,సంక్షేమమే అజెండాగా పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో శనివారం కోటి ఇరవై లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పదో వార్డు జి ప్లస్ వన్ కాలనీలో 40 లక్షలతో మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు, 9వ వార్డు ఆదిత్య కాలనీలో 8.30 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 40 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, 31వ వార్డు క్రిస్టియన్ పేటలో 14.5 లక్షలతో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు కుటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. పశువుల ఆసుపత్రి ప్రాంతంలో 15 లక్షలతో డాగ్ స్టెరిలైజేషన్ షెడ్డు, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణంలో రూ 240 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టగా జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు జరగకపోగా అభివృద్ధిని ఇరవై ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పనులన్నీ పూర్తయితే సమగ్ర అభివృద్ధితో అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలవపై రెండు కోట్లతో కాలిబాట వంతెన నిర్మిస్తున్నామని, 50 లక్షలు నిధులు ఉంటే ఇరిగేషన్ నుంచి మరో కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వంద పడకల ఆసుపత్రికి 12.60 కోట్లు నిధులు తీసుకొస్తే సంవత్సరం లో పూర్తి కావలసిన పనులు గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తి కాలేదన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. మళ్లీ ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులతో పాటు ఎన్టీఆర్ కళాక్షేత్రం, అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం, ముస్లిం షాదీ ఖానా, రామగుండం, అంబేద్కర్ ఉద్యానవనాలు, కైలాస వనం తదితర అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష**
పట్టణంలో జరుగుతున్నది అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష నిర్వహించారు. స్థానిక క్రిస్టియన్ పేటలో ప్రజల మధ్య నిర్వహించిన ఈ సమీక్షలో అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎక్కడ లోపం జరిగినా క్షమించేది లేదని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు.



# సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



**నరసాపురం ప్రభాత వార్త :**
నరసాపురం శ్రీ సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 'గ్రాడ్యుయేషన్ డే' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం పట్టణ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాదంశెట్టి పద్మావతి హాజరయ్యారు, జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ' చిన్నారులకు విద్యతోపాటు, సత్ప్రవర్తన నేర్పినప్పుడే ఆ విద్యార్థి అన్ని రంగాల్లో ముందు ఉండగలరని, ఆటపాటలతో మాత్రమే గుణాత్మక విద్య నేర్పగలమని, అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా యూకేజీ మరియు 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, మెమొంటో లను అందజేసి ప్రోత్సహించారు. ఈ వేదికపై చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యాసంస్థల సెక్రటరీ & కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఘంటసాల హేమవల్లి, కళాశాల అకడమిక్ అడ్వైజర్ బి. రామచంద్రారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సతీష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. శ్రీనివాస్,స్కూల్ ఇంచార్జ్ డి. శ్రీకళ, ప్రైమరీ & హైస్కూల్ ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# అంగరంగ వైభవంగా...
## ఆది కేశవునికి రథోత్సవం...




**ప్రభాతవార్త నరసాపురం :**
పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలులో భాగంగా ఈరోజు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవంపై శ్రీ ఆది కేశవ స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. నరసాపురం పురవీధుల్లో రథోత్సవం భక్తులు గోవింద నామస్మరణలతో మారు మోగింది. భక్తులు వందలాదిగా ఏర్పడి రథాన్ని లాగారు. మహిళలు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగా రు. ఆదికేశవని రథోత్సవంతో నగరం పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణ రావు, కార్య నిర్వహణ అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్,అర్చకులు రామ్మోహన్ శేషు మరియు భక్తులు పాల్గొన్నారు

# తెలుగు జాతికే గర్వకారణం సర్దార్ గౌతులచ్చన్న.
## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి.

**ఆగిరిపల్లి,ఏప్రిల్,19 ప్రభాతవార్త. :**
బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికోసం జీవితకాలం కృషిచేసిన చిరస్మరణీయుడు సర్ధార్ గౌతులచ్చన్న జీవితం నేటి యువతరానికి ఆదర్శమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. సర్ధార్ గౌతులచ్చన్న వర్ధంతి సందర్భంగా శనివారం ఆగిరిపల్లి గ్రామంలో గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్ధార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతులచ్చన్న అని పేర్కొన్నారు. గౌతులచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్ధార్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బాంధవుడిగా, బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా గౌతులచ్చన్న నిలిచిపోయారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు విక్టర్ బాబు చిట్టినేని శివరామకృష్ణ మడుపల్లి గోపాలకృష్ణ, ఆరేపల్లిశ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో వసతుల కల్పకు 'కూటమి' కృషి
## తణుకు హాస్టల్ సందర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, ఏప్రిల్ 19(ప్రభాత వార్త):**
సంక్షేమ వసతి గృహాల్లో వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకులోని సంక్షేమ వసతి గృహం పునర్నిర్మాణం చేపట్టాలని అందులో భాగంగా క్రీడాస్థలం నిర్మాణానికి ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇరగవరం కాలనీలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శనివారం సందర్శించిన ఎమ్మెల్యే ఆరిలిమిల్లి రాధాకృష్ణ మాట్లాడారు. అంతకుముందు వసతి గృహం పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. తణుకు పట్టణంలోని 1987లో నిర్మించిన బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో సుమారు 60 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని చెప్పారు. సంక్షేమ వసతి గృహంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానవత సేవా కార్యక్రమాలు అభినందనీ యం, ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, ఏప్రిల్-19, ప్రభాతవార్త :కులమత రాజకీయాలకు అతీతంగా మానవత చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. మానవత స్వచంద సేవా సంస్థ వార్షిక డైరెక్టరీని పెనుమంట్ర మండల మానవత కమిటీ అధ్యక్షులు కర్రి కృష్ణా రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సభ్యులు అందరూ పితాని చేతుల మీదుగా కొమ్ముచిక్కాల కార్యాలయం నందు ఆవిష్కరణ చేశారు.ల అధ్యక్షులు కర్రి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ ఎన్ రామచంద్ర రెడ్డి దైవ ప్రేరేపితంగా ప్రారంభించారని పితానికి వివరించారు. సంస్థ లో సభ్యులు అందరూ విలువలు కలిగిన వ్యక్తిత్వం తో సేవ కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. ఉత్తమ సమాజ నిర్మాణంలో మానవత పూలబాట వేస్తుందన్నారు. అలాగే సంస్థలోని సభ్యులు చేసే సేవా కార్యక్రమాలు పవిత్రం గాను పార దర్శకంగానూ ఉండటం వలన సంస్థ రాష్ట్ర వ్యాప్తం గా సుమారు 120 మండలాల లో సేవలు అందిస్తున్నామని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ



కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా మీరు సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నియమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్రి కృష్ణా రెడ్డితో పాటు కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, చైర్మన్ కడలి సుబ్రమణ్యం, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణమూర్తి, కో-చైర్మన్ పడాల జగన్నాథరెడ్డి, బోర్డు సభ్యులు పడాల రామచంద్రారెడ్డి, సీరం విశ్వనాధం మాస్టర్, కోనాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్టేరులో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛభారత్ కార్యక్రమం



పెనుమంట్ర, ఏప్రిల్-19, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు అంగన్వాడి కేంద్రం-39,42 లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్, పోషణ పక్వాడ్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మట్టా కుమారి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాలనిషేధంపై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భవాని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పట్ల ఆచంట నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు హర్షం



ఆచంట, ఏప్రిల్-19, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడంపై ఆచంట నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కనపాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాల మాదిగ ఉపకులాలు జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి కేటాయించడం జరిగిందన్నారు. దీని ప్రకారం రెండు వర్గాలలో ఉప కులాలు జనాభా ప్రాతిపదికన ఎవరికి వచ్చిన వాటాన్ని వారు ఉపయోగించుకునీ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు.

## స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ఎక్సైజ్ సిబ్బంది



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం పంతంగిరిగూడెం గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా జక్కం సీతా రామ రాజులకు సంబంధించిన (2) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది! అలాగే స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది అందరూ కలిసి స్టేషన్ ఆవరణ లో పరిశుభ్రం చేసినారు అలాగే ఈ రోజు నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి మండలం పంతంగిరిగూడెం గ్రామము లో నాటు సారాయి నిర్మూలన కొరకు అవగాహ సదస్సు నిర్వహించడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం
చింతలపూడి.. ప్రభాత వార్త

## ఈ వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తు కోసం ఈ వ్యర్థాలను రీసైకిల్ చేయాలి అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ సందర్భంగా కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు ఈ వ్యర్థాల అంటే విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు ఎప్పటికీ వినియోగం కానివి అని, వీటి వల్ల నేల,నీరు,గాలి కాలుష్యం అవుతాయని, అందువల్ల ఈ వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలియజేసారు.ఇది వ్యర్థం కాదు, వనరు అని దీనిలో అనేక విలువైన లోహాలు ఉంటాయి అని వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే నరేంద్ర కుమార్ అన్నారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై బోటని అధ్యాపకుల ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఈ- వేస్ట్ ను సేకరించి వేరుపరుచారు. ఈ కార్యక్రమంలో యన్ సి సి ఆఫీసర్ లెఫ్ట్నెంట్ జీ.జే మౌనిక, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ లో గుడ్ ఫ్రైడే పండుగ వేడుకల్లో అపశృతి



మొగల్తూరు ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) పేరుపాలెం పంచాయితీలో పేరుపాలెం బీచ్ లో శనివారం గుడ్ ఫ్రైడే వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది సముద్రంలో స్నానం చేయడానికి దిగిన వ్యక్తి గల్లంతయ్యారు మండలం ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన వ్యక్తి ఉదయ్ కుమార్ గా గుర్తించి నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, ఈ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహణ

మొగల్తూరు ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ఈ వ్యర్థాల సేకరణ కార్యక్రమం శనివారం మొగల్తూరు పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఈ వ్యర్థాల నివారణకు ఒక ప్రత్యేక ప్రణాళిక రూపం గా రూపొందించుకొని అందరు సహకారంతో ముందుకు సాగినట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చునని మనం వాడేసిన కంప్యూటర్లు స్మార్ట్ ఫోన్స్ టెలివిజన్లు మరియు గృహ ఉపకరణాలు వంటి పరికరాలు విలువైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటాయని సరిగ్గా పారవేయకపోతే పర్యావరణానికి హానికరమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రహీం వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు ఉ ప సర్పంచ్ బోణం నరసింహారావు పంచాయతీ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు (చిన్న) పాలకవర్గ సభ్యులు సచివాలయాల సిబ్బంది గ్రామస్తులు పెద్దలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రైతులందరూ ప్రకృతి సాగు వైపు పురోగమించాలి - ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, ఏప్రిల్-19, ప్రభాతవార్త : ప్రజారోగ్యం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం రైతులంతా ఎరువులు, పురుగు మందులు, రసాయనాలకు స్వస్తి పలికి ప్రకృతి సాగు వైపు పురోగమించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం, మరియు మోడల్ మండలం జీలుగుమిల్లి సహకార సంఘం వద్ద ఏపీ సీ ఎన్ ఎఫ్-ఆర్ వై ఎస్ ఎస్ ఆధ్వర్యంలో పిఎండిఎస్ కిట్లను రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పూర్వం వ్యవసాయం ప్రకృతి పరంగా సాగేదని, నేడు అది అధిక ఉత్పత్తి సాధన కోసం రసాయనాలు పురుగుమందులు వాడకం ఎక్కువ అవడం వల్ల మనిషి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు, పెరటి సాగు చేసే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## మన చర్చ్ పాస్టర్ కమలాకర్ వారి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్...




లింగపాలెం ఏప్రిల్ 19 ప్రభాతవార్త..: లింగపాలెం మండలం లింగపాలెం మన్న చర్చ్ పాస్టర్ కమలాకర్ వారి ఆధ్వర్యంలో ఈరోజు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు ఏసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన ప్రాణమును సిలువలో అర్పించి తిరిగి మూడవ రోజున లేచిన సందర్భంగా క్రైస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆయనను పూజించి ప్రార్థనలు నిర్వహించి ఆయన మహిమను కొనియాడారు ఈ కార్యక్రమంలో లింగపాలెం ఎడవల్లి తమ్మక్కపాలెం ధర్మాజీగూడెం గ్రామాల సంఘ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శేరేపాలెం గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహణ

మొగల్తూరు ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) శేరేపాలెం గ్రామం సచివాలయం పరిధిలో మొగల్తూరు ఐసిడిఎస్ సిడిపిఓ డి ఊర్మిళ ఆదేశాల మేరకు శనివారం పోషణ పక్వోడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పోషకాహారం లోపం ఉన్న పిల్లలకు అధిక శక్తినిచ్చే పదార్థాలు వంట ప్రదర్శనలు స్థానిక మరియు చౌకగా లభించు ఆహార పదార్థాలు ప్రోత్సహించడం వంటి వాటిపై చర్చించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయకుమార్ మహిళా పోలీస్ బేబీ షాపిన్ అంగన్వాడీ కార్యకర్తలు చిట్నేడి జనని పులపర్తి ఆదిలక్ష్మి బి అరుణ కుమారి ఏఎన్ఎంలు సత్యవతి అంగన్వాడీ ఆయాలు తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రామన్నపాలెం పంచాయతీ లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ గ్రామసభ నిర్వహణ

మొగల్తూరు ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) రామన్నపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం మండల ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణ ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ దివస్ గ్రామసభ సర్పంచ్ బందెల ఎలిషా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల కాలుష్యం నీటి కాలుష్యం వాయు కాలుష్యం వలన జరిగే అనర్థాలు గురించి తెలియజేశారు అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తో కలిసి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు కృష్ణ ప్రసాద్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది సచివాలయం సిబ్బంది గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జీతం రూ,10వేల నుండి రూ,12వేలకు పెంచుతామని అధికారులకు మంత్రి ఆదేశం

**ఆగిరపల్లి: ఏప్రిల్:19 ప్రభాతవార్త :**

ఆగిరపల్లి గ్రామంలో శనివారం ఉదయం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాలు, శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని తనను కలవడానికి వచ్చిన ప్రతీ వారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.శనివారం గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉ న్నానని,కొంతమంది చేతి వృత్తి పని చేస్తున్న వారు తమకు బి,సి,కార్పోరేషన్ నుండి ఋణాలు అందించమని కోరగా, కొంతమంది తనకు స్వంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా,తక్షణమే పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులకు ఆదేశించిన మంత్రి,కొంతమంది వృద్ధప్య పింఛను కావాలని కోరగా మండల అభివృద్ధి అధికారికి హర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు, గ్రామ పంచాయతీ శానిటేషన్ వర్కర్లు మేము గత 20 సంవత్సరాల నుండి చేస్తున్న రూ,10 వేలు జీతం ఇస్తున్నారని సాలి సాలని జీతం అని పెంచమని కోరిన క్షణమే జీతాలు రూ,12వేలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించిన మంత్రి పట్ల శానిటేషన్ వర్కర్లు హర్షాన్ని కృతజ్ఞతను ఆనందాన్ని వ్యక్తం చేశారు,



## క్రైస్తవ విశ్వాసులకు జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ..



లింగపాలెం ఏప్రిల్19 ప్రభాతవార్త... లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో ఈరోజు జూబ్లీ నగర్ ఆర్.సి.యం చర్చ్ ఆధ్వర్యంలో బహిరంగ సిలువ మార్గం జరిగినది ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వారికి లింగపాలెం సప్తగిరి హొటల్ ప్రొప్రైటర్ చెన్ను కొండలరావు విశ్వాసులకు రస్న జ్యూస్ ప్యాకెట్లు భక్తులకు అందజేయడం జరిగింది

## ఎర్రజెండాకు అండగా నిలిచిన అల్లం నాగమాణిక్యం ధన్యజీవి



ఆచంట, ఏప్రిల్-19, ప్రభాతవార్త: జీవితాంతం ఎర్రజెండాకు అండగా నిలిచిన అల్లం నాగమాణిక్యం అలియాస్ (నాగమ్మ) ధన్యజీవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ మహిళా సంఘం నాయకురాలు అమరజీవి అల్లం నాగ మాణిక్యం సంస్కరణ సభ శనివారం ఆమె ఇంటి వద్ద జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి కేతా గోపాలన్ పూలమాలు వేసే ఘనంగా నివాళులర్పించారు.

## పర్యావరణ పరిరక్షణ లో ఉమర్ అలీషా సేవలు అభినందనీయం.



అత్తిలి - ఏప్రిల్ 19 ( ప్రభాత వార్త ): పర్యావరణ పరిరక్షణలో పిఠాపురం ఉమర్ ఆలీషా రురల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం క్రింద అత్తిలి లో రురల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఇంటింటికి అందించే చేతి సంచులను ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆవిష్కరించారు. ప్లాస్టిక్ కు బదులుగా పర్యావరానికి హితమైన గన్ని బాగ్ లను ప్రతి ఇంటికి అందించనున్నట్లు ట్రస్ట్ సభ్యుడు నందం తాతయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్ , సర్పంచ్ గంటా విజేత నాగరాజు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్న కు ఘనంగా నివాళులు



చాట్రాయి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త : సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన చాట్రాయిలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ గౌడ్ సంఘ అధ్యక్షులు కందుల కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు. ఆయన సాహసమైన నిర్ణయాలను ప్రజలు గుర్తించి సర్దార్ అనే బిరుదును ఆయనకు ఇచ్చారని చెప్పారు. ఒక కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదని బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థాయికి రావాలని ఉద్దేశంతో అనేక పోరాటాలు చేసిన మహనీయుడు అని చెప్పారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి మాట్లాడుతూ గౌతు లచ్చన్న గౌడ కులస్తులకే మాత్రమే నాయకుడు కాదని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన మహా మనిషని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షులు పానుగళ్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పజ్జూరి మాధవరావు, పలగాని దుర్గారావు, ఈడ శ్రీనివాసరావు, కాసగాని వెంకటేశ్వరరావు, పానుగళ్ల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. చనుబండలో మండలంలోని చనుబండ గ్రామంలో గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమాన్ని గౌడ సంఘ నాయకులు చింతకుంట్ల వెంకటేశ్వరరావు, తల్లాడ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చనుబండ సెంటర్లో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జికే, సైన్స్ ప్రతిభా పరీక్షలో చూపిన ప్రతిభ భాష్యం చిన్నారులు



పెనుమంట్ర, ఏప్రిల్-19, ప్రభాతవార్త :పెనుగొండ భాష్యం విద్యార్థులు ఏలూరు కి చెందిన "నోబెల్ మైండ్స్ వారి జికే & సైన్స్ ప్రతిభా పరీక్ష" వారు డిసెంబర్-2024 లో నిర్వహించిన పరీక్షలో తమ పాఠశాలకు చెందిన బి.సాయి వెంకట సుష్విత్ (ఏడవ తరగతి), బండి.అరవింద్ కళ్యాణ్ (నాల్గవ తరగతి),వి.సహన అన్నపూర్ణాదేవి (ఐదవ తరగతి), గుబ్బల.నిత్యశ్రీ (ఎనిమిదవ తరగతి),అను విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాన్ని పొంది, టేబుల్ ఫ్యాన్, వాల్ క్లాక్స్ వంటి ఆకర్షణీయమైన బహుమతులను, మెమెంటో, ప్రశంసా పత్రాలను పొందారని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.వి అప్పారావు శనివారం తెలిపారు

## సిఐ కాళీ చరణ్ కు సత్కారం




భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త : శాంతి భద్రతల రక్షణలో పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటారని రెండో పట్టణ సిఐ జి కాళీచరణ్ అన్నారు. ఇటీవలే సూటుకేస్లో డెడ్ బాడీ కేసును ఛేదించిన పోలిసు శాఖకు రాష్ట్రస్థాయిలో ఏబీసీడి అవార్డులను అందుకున్నారు. అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను రాయలం కూటమి నాయకులు అభినందించి సత్కరించారు.

## అంగన్ వాడి సెంటర్లో పౌష్టికాహార పక్షోత్సవం



వేలేరుపాడు ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము పంచాయతీలో శివకాశీపురం అంగనవాడి కేంద్రం నందు పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ( ఎఫ్ఎసి) ఎన్.లక్ష్మీకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. సిడిపిఓ ఎన్.లక్ష్మికుమారి మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహార పదార్థాలు ఆకుకూరలు,కూరగాయలు, చిరుధాన్యాలు,పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవాలని గర్భవతులు, బాలింతలకు సూచించారు.

## సమాజ హితం కోసం సైనికుల్లా పనిచేయండి: జడ్జి



భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త :సమాజహితం కోసం సైనికుల్లా శ్రమించి సమాజానికి ఎంతో కొంత మేలు చేయాల్సిన బాధ్యత మనపైన ఉందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ మరియు 3వ అదనపు జిల్లా జడ్జిఎం.ఎ. సోమశేఖర్ శనివారం ప్యానల్ లాయర్ల సమావేశం లో ప్యానల్ లాయర్లను కోరారు. ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్యానల్ లాయర్లు, రిటైనర్ లాయర్లు చెప్పారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ఈక్రింది కొన్ని కారణాల వలన ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని, వీటిని అరికట్టి అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు.

### కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు అందజేత



భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త : భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఆలయంలో అన్ని విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలను అందించారు. పట్టణానికి చెందిన మట్టా నలిని మోహన్, కనకదుర్గ భవాని దంపతులు శనివారం ఆలయ సభ్యులకు అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కార్యదర్శి కుక్కల బాల, అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు, జానపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

## ఏలూరు రేంజ్ పరిధిలో 22 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం ఐజి అశోక్ కుమార్



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న ఆరు జిల్లాలలో సుమారు 22వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని రేంజ్ ఐ జి జీవిజి అశోక్ కుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆయన ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి,తనిఖీ చేశారు. అనంతరం ఐ జి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని అన్ని స్టేషన్లలో సిబ్బంది కొరతను త్వరలో నే తీరుస్తామని అన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ను త్వరలో అప్ గ్రేడ్ చేసేఆలోచనలో ఉన్నామని తెలిపారు. ఏనాడో బ్రిటిష్ కాలం నుండి మండలంలో ఉన్న లక్కవరం పోలీస్ స్టేషన్ ను మండల పోలీస్ స్టేషన్ గా మార్చాలని,మార్చటానికి ఎస్పి పరిశీలించవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఐజి అశోక్ కుమార్ తెలిపారు. అలాగే పూర్వం నుండి ఉన్న మండలంలో తడికలపూడి పోలీస్ స్టేషన్ ను మండల హెడ్ క్వాటర్స్ అయినా కామవరపుకోటకు కూడా తరలించడానికి ఎస్ పి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కూడా ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం బోర్డర్ కు జంగారెడ్డిగూడెం ప్రాంతం దగ్గరగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రేంజ్ పరిధిలో నక్సలైట్ల సమస్య లేదని స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు గురించి ఆలోచిస్తామన్నారు. నేరాల నియంత్రణ కోసం ఆధునతన సాంకేతికను వినియోగిస్తున్నామన్నారు. జంగారెడ్డిగూడెంలో సుమారు రూ.35 లక్షలు వ్యయంతో 70 సీసీ కెమెరాలు అమర్చామని తెలిపారు. స్టేషన్ సిబ్బందిని పెంచి నేరాలు అదుపునకు చర్చలు చేపడతామన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహనీయుల విగ్రహాల రక్షణకు కమిటీలకు సూచనలు అందజేశారు. జంగారెడ్డిగూడెంలో ఐజి అశోక్ కుమార్,ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్లకు డిఎస్పి రవిచంద్ర,సీఐ కృష్ణ బాబు, ఘన స్వాగతం పలికారు ఎస్సై జబీర్ పోలీస్ స్టేషన్ సమాచారం ను ఐజి కి వివరించారు. ముందుగా స్థానిక సీనియర్ టిడిపి నాయకులు పరిమి సత్తిపండు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీస్ సిబ్బంది ఐజి అశోక్ కుమార్ కు గౌరవ వందనం అందించారు.

## డా. వల్లూరి నళినికి ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులు



పోడూరు, ఏప్రిల్-19, ప్రభాతవార్త : నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎం ఓ గా విధులు నిర్వహిస్తూ శనివారం మృతి చెందిన డా. వల్లూరి నళినికి ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలాజిస్ట్ గా రోగులకు ఎన్నో సేవలు అందించారు అన్నారు. పలు సేవా కార్యక్రమాల్లో తనవంతు సహాయం చేశారని తెలిపారు.

## పి జి ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

పోడూరు, ఏప్రిల్-19, ప్రభాతవార్త: పోడూరు మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక మీకోసం (పీజిఆర్ఎస్) కార్యక్రమం సోమవారం ఎదవిధిగా నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి ఎస్ ఎల్ మంగా కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరుపబడుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా సంబంధిత అధికారులకి అందించి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవలసినదిగా ఆమె కోరారు.

## చలివేంద్రం ప్రారంభం




అత్తిలి - ఏప్రిల్ 19( ప్రభాత వార్త ):అత్తిలి మండలం మంచిలి గ్రామంలో పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి , తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాలు మేరకు పుంతలో ముసలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంచిలి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శిరగాని నాగేశ్వరరావు( నాగు) తెలియజేశారు. ప్రధాన మెయిన్ రోడ్డులో ఈ చలివేంద్రం ఉండడంతో ఎక్కువమంది కి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్తిలి లో స్వచ్ఛ ఆంధ్రా ర్యాలీ.

అత్తిలి - ఏప్రిల్ 19 ( ప్రభాత వార్త ):అత్తిలిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ర్యాలీలో తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఏఎంసీ చైర్మన్ గా నియమితులైన దాసం ప్రసాద్ , మండల టీడీపీ అధ్యక్షుడు అనాలా ఆదినారాయణ రావు , అత్తిలి ఎంపిపి సుంకర నాగేశ్వరరావు , నీటిపంపిణీ కమిటీ చైర్మన్ నల్లూరి సురేష్ , అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , మాజీ ఎంపిపి మక్కా సూర్యారావు , పుప్పాల అర్జునరావు, ఎంఈఓ ప్రసాద్ ,ఎంపిడిఓ పి శ్యామ్యూల్ , తహసీల్దార్ వంశీ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు , పంచాయతీ సెక్రటరీ, డ్వాక్రా మహిళలు ,అంగన్వాడీ కార్యకర్తలు ,స్కూలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర విశిష్టత ,పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వాడకం మానివేయాలనీ, ఈ వేస్ట్ ను తొలగించాలని నినాదాలు ఇస్తూ గ్రామంలో ర్యాలీ చేసి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహిం చారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ తదితరులు రోడ్డులను ఊడ్చారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

## రేణిగుంటలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ఎండలు మంటలు పుట్టిస్తున్నాయి,ఇంట్లోంచి బయటకు అడుగుపెట్టాలంటనే జనం భయపడుతున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా బిపి, షుగర్, గుండె జబ్బులున్న వ్యక్తులు ఎండలో తిరగొద్దని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండల చేయరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, ఖర్చీఫ్ కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంటలో అత్యదికంగా 42.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది.శనివారం ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు,వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3, పల్నాడు జిల్లా కాకాని 41.6డిగ్రీ అన్నమయ్య జిల్లా కంబాల కుంటలో 41.5 డిగ్రీలు. చిత్తూరు జిల్లా నగరిలో 41.4డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 డిగ్రీలు, నంద్యాల జిల్లా పాలములపాడులో 41.2డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. 12 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు 19 మండలాల్లో వడగాడ్పులు ఈనెల 20న విజయనగరం జిల్లాల్లో 10మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 2 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వడగాడ్పులు వీచే జిల్లాలో శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 9, మన్యంలో 8, అల్లూరిలో 1 మండలంలోవడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, రికార్డు సమయంలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని అధికారులు తెలిపారు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారులను ప్రాజెక్ట్ సిఈ కే నరసింహామూర్తి శాలువా కప్పి సత్కరించారు.

మహారాష్ట్ర అధికారులకు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి సిఈ కే నరసింహామూర్తి,

ఈఈ డి శ్రీనివాస్, ఏఈఈలు పద్మకుమార్, అనీల్ కుమార్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, డి జీ ఎం మురళి పమ్మి వివరించారు.

# వజ్ర సంకల్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు



( చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా)

**ప్రభాతవార్తప్రతినిధి- విజయవాడ** రాజకీయాలంటేనే పరమపద శోపనం(ల్యాడర్)గా వర్ణిస్తారు.ఎన్ని నిచ్చెన్న మెట్లు ఎక్కినా చివరి క్షణంలో పాము కాటువేస్తే,మళ్ళీ మొదటి చదరం నుంచే ఆట ప్రారంభించాలి.రాజకీయాలో పడిలేవడం అసాధ్యమనేది రాజకీయ విజ్ఞుల అనుభవ అనంతర ఉవాచ.ఇందుకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీని చెబుతారు.ఎదురే లేదనుకున్న పార్టీ ఇప్పుడు కనీసం 100 ఎంపీలు గెలుచుకోలేని స్ధితిలో ఉంది.ల్యాడరింగ్ క్రీడలో లాజిక్ తెలియక పైకి ఎగబాకలేక కిందకు జారుతుంది.ఇందుకు భిన్నంగా పార్టీ పెట్టిన వాడితోనే కాలగతిలో కలిసిపోతుందనుకున్న తెలుగుదేశం పార్టీకి కీలక రథసారధిగా నిలిచారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. రాజకీయాన్ని వృత్తి .ప్రవృత్తిగా చేసుకుని నాయకుడిగా అంచలంచెల ఎదిగిన నేత ఆయన.సీఎంగా దగ్గర,దగ్గర 15ఏళ్ళు పనిచేసినా, చేస్తున్నా ఆయనతో విశిష్ట వ్యక్తిత్వం.ఎంతటి క్లిష్ట పరిస్ధితులైన సమర్ధవంతంగా ఎదుర్కోనే స్ధిర నాయకత్వ పటిమ.చలింపులేని స్వాభావం ఆయనను ఏపీ ప్రజల్లో ఒక మహానేతగానే నిలిపాంయి. 1978లో క్రియాశీలక రాజకీయాల్లో కాంగ్రెస్‌నేతగా అడుగుపెట్టి ఎంఎల్ఏగా. మంత్రిగా. సినిమాటోగ్రఫీ సంస్ధ ఛైర్మన్ ఆయన కీలక భూమికలను పోషించారు. అప్పటి కాంగ్రెస్ వ్యతిరేక భావజాలం ఎక్కువగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రచురణ మాధ్యమాల అధినేతలు ఆలోచనలో భాగం రూపుదిద్దుకున్న ప్రాంతీయ రాజకీయ పార్టీ రూపకల్పన వ్యూహం.ఆ నాటి అత్యంత జనాదరణ కలిగిన చలనచిత్ర నటుడు ఎన్టీ రామారావు నేతృత్వంలో ప్రజల మధ్యకు వచ్చింది. ఈ పార్టీ పెట్టిన కొద్దినెలలకు జనాదరణ దిశలో దూసుకుని పోతున్నా, పార్టీని పెట్టింది తనకు స్వయానా పిల్లను ఇచ్చిన మామగారు అయినప్పటికి కాంగ్రెస్‌ను వదలిపెట్టలేదు చంద్రబాబు. ఎన్నికల్లో తన మామగారు పెట్టిన పార్టీ అభ్యర్ది చేతిలో ఓడిపోయినా, భంగపడలేదు చంద్రబాబు.అయితే అనంతర పరిణామాల్లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అమెరికా వెళ్ళిన తరుణంలో అదే ప్రభుత్వంలో రెండవ స్ధానంలో ఉన్న నాటి ఆర్ధిక మంత్రి నాదెండ్ల భాస్కరరావు ఊహించని దెబ్బ కొట్టారు.కాంగ్రెస్ మద్దతులో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.ఆ తరుణంలో అమెరికా నుంచి హడావిడిగా వచ్చిన ఎన్టీఆర్‌కు మద్దతుగా జనాన్ని జాగృతం చేయడంలో చంద్రబాబు పరోక్షంగా ఎంతో కృషి చేసారు.పార్టీకి సైదాంతికంగా ఉపిరి పోసిన శక్తుల సహకారంతోనే తిరిగి ఎన్టీఆర్‌ను గద్దె నెక్కించడంలో చంద్రబాబు అత్యంత చాతుర్యం ప్రదర్శించారు. నిజానికి క్యాంపు రాజకీయాలు నడపటంలో నాటి బిజెపి ఎంఎల్ఏ, నేటి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి సహకారంతో ఆయన చేసిన మంత్రాంగం తిరిగి నెల తిరగకుండా రామారావును ముఖ్యమంత్రిని చేసింది. అనంతరం మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మేజార్టీతో అధికారంలోకి వచ్చింది.పార్టీ ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు తిప్పిన చక్రం ఎంఎల్ఏల్లో ఆయన చాణక్యం పట్ల ఓ బలీయమైన నమ్మకం కలిగించింది.1989లో టీడీపీ ఓటమి పాలైన సందర్బంలో రామారావు అసెంబ్లీలో అడుగుపెట్టడానికి సముఖత చూపని తరుణంలో విపక్షం పక్షాన ఆయన గళంలో అసెంబ్లీలో మారుమ్రోగింది.1994లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వంలో ఆయనది రెండవ స్దానం,బాబు ఆర్దిక మంత్రిత్వశాఖను నిర్వహించే వారు. చిత్రంగా 1995నాటికి నందమూరి తారక రామారావు ద్వితీయ కళత్రం నందమూరి(వీరగంధం) లక్ష్మీపార్వతి ప్రభుత్వానికి కళ తప్పిస్తున్నారనే నేపథ్యంలో చంద్రబాబు రాజకీయంగా ఇది వ్యూహాత్మకమనే అభినందన నడుమ ఎన్టీఆర్‌ను పక్కకు తప్పించి ముఖ్యమంత్రి అయ్యారు.జనం కిక్కురుమనలేదు.కారణం పార్టీ వ్యూహకర్తలను మెప్పించి,ఆయన మామను గద్దెదించారు.చిత్రంగా రామారావు కుటుంబసభ్యులు దాదాపు అందరు ఆయనకు అండగా నిలిచారు.ఆయన పరిపాలనలో అనుసరించి వినూత్న విధానాలు ఆయనకు మంచి గుర్తింపును తీసుకుని వచ్చాయి.రామారావు పెట్టి మద్యం నిషేధాన్ని ఎత్తివేసినా ఈ విషయంలో పెద్ద ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన వ్యూహకర్తలు నోరుమెదపలేదు. కిలో బియ్యం రూ.రెండును ఎత్తివేసినా ప్రజలు ఆయనను వ్యతిరేకించలేదు.చంద్రబాబు సైతం చంద్రబాబు సైద్దాంతికంగా రామారావును ఓన్ చేసుకున్నారనే దిశలో ప్రజలు ఆయనను విశ్వసించారు.రామారావు విషయంలో ఆయన ఏ నాడు,ఆయన అప్రతిష్టతకు గురిచేసే ప్రయత్నం అధికారంలో ఉన్నా చేయలేదు. అప్పటికి,ఇప్పటికి ఆయన పార్టీలో ఎన్టీఆర్‌కే ప్రాధాన్యతను ఇస్తారు. ప్రజలు చంద్రబాబునే రామారావు రాజకీయ వారసునిగా ఆదరించేంతగా ఆయన వ్యవహరిస్తున్నారు. 1999లో తన పాలన పటిమ. వ్యూహాత్మక ఎత్తుగడలతోనే ఆయన తిరిగి అధికారంలోకి వచ్చారు.(ఆ సమయంలో ఆయన బిజెపితో పొత్తుపెట్టుకున్నారు.ఆయనకు వ్యతిరేకంగా లక్ష్మీపార్వతి పార్టీ పెట్టినా, రామారావును గద్దె దించిన అంశాన్ని ప్రచారంలో పెట్టినా చంద్రబాబు అత్యధిక మేజార్టీతో అధికారంలోకి వచ్చారు.2004,2009లో ఆయన పార్టీ ఓటమి పాలైనప్పటికి ఆయన విపక్షనేత సమర్ధవంతంగా వ్యవహరించారు.

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి సంజయ్ బెల్సా రే, గోదావరి నది నిర్వహణ ఔరంగాబాద్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ తీర్మన్వర్, జలవనరులవిభాగం పుణె చీఫ్ ఇంజనీర్ హనుమంత్ గుణాలే,సీడీఓ నాసిక్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఆశీష్ డియోగడే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమలను సందర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ లో స్పిల్ వే, స్పిల్ వే గేట్లు, ఫిష్ లేడర్, ఎగువ, దిగువ కాఫర్ డామ్స్, డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతం, పోలవరం జల విద్యుత్తు కేంద్రం తదితరాలను వీరు ఆసాంతం పరిశీలించారు.డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని నిర్మాణానికి ఉపయోగించే యంత్రాలు, మెటీరియల్ వివరాలను వారు తెలుసుకున్నారు.

పోలవరం ప్రాజెక్టులో ఫిష్ లేడర్ ప్రత్యేకతను ఏపీ జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేకంగా వివరించారు. గోదావరి నదికి వరద సమయంలో పులస చేప వరదకు ఎదురీదుతూ వస్తుందని, ప్రత్యేకంగా ఆ చేపల కోసమే ఫిష్ లేడర్ నిర్మించామని, దేశంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదని మన అధికారులు మహారాష్ట్ర అధికారులకు వివరించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి మహారాష్ట్ర అధికారులు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శించారు. అక్కడ పంప్ హౌస్, ఫోర్ బే లను పరిశీలించారు. గోదావరి నది కి వరద వచ్చే సమయం లో ఆ నీటిని పట్టిసీమ ద్వారా తరలించించారు.

# జెఇఇ మెయిన్-2025లో కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల అఖండ విజయం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 పోటీ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100 లోపు 9 ర్యాంకులు సాధించారని స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్ హేమంత్ అభిరామ్ ఆలిండియా 18వ ర్యాంకు, వై జశ్వంత్ చౌదరి 22వ ర్యాంకు, ఎల్ చెర్విత 22వ ర్యాంకు సాధించారని ప్రకటించింది. మొదటి 100లోపు వివిశ కేటగిరిల్లో 18, 22, 22, 26, 31, 34, 53, 60, 74 వంటి 9 ర్యాంకులు సాధించారని.. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.




# కూతురి మామతో తల్లి పరార్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** కూతురు మామగారితో కలిసి ఒక మహిళ పారి పోయింది. ఇంట్లోని నగలు, నగదు, ఇతర విలువైన వస్తు వులను వెంట తీసుకెళ్లింది. భర్త ఫిర్యాదుతో పోలీ సులు కేసు నమోదు చేశారు. పారిపోయిన వారికోసం వెతుకు తున్నారు.

# శ్రీచైతన్య సెన్సేషనల్ హ్యాట్రిక్ రికార్డ్

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో రెండు ఫస్ట్ ర్యాంకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంక్ వంగా అజయ్ రెడ్డితోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో దేవ్‌దుత్త మజ్జి, ఫస్ట్ ర్యాంక్, తోష్నివాల్ శివేన్ 9వ ర్యాంక్, శక్షం జిందాల్ 10వ ర్యాంక్‌తోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100 లోపు 27 ర్యాంకులు, 1000 లోపు 150 పైగా ర్యాంకులు, ఆల్ కేటగిరిలో 10లోపు 10 ర్యాంకులూ సాధించి రికార్డ్ సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల నుండి ఒకే సంవత్సరం జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులతో హాట్రిక్ రికార్డులు. గత మూడు సంవత్సరాలలో తెలుగు రాష్ట్రాల నుండి వరుసగా జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులు సాధిస్తూ హాట్రిక్ రికార్డ్ సృష్టించిన ఘనత ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమయిందని, ఒకే సంవత్సరం మూడు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఓపెన్ కేటగిరిలో మూడు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో హాట్రిక్ రికార్డుల ఘనత కూడా శ్రీచైతన్యదే అని, ఇంతటి ఘన విజయాలకు కారణమైన శ్రీచైతన్య అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలు

## - జగ్గయ్యపేట గురుకుల పాఠశాలలో మెగా నేత్ర వైద్యశిబిరం



జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరధజనార్ధన్, వేదికపై ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, విద్యావిషయాల్లో బోధనలు, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే రీతిలో శిక్షణలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్‌డిఏ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జయప్రద ఫౌండేషన్ చైర్మన్, మాజీఎంఎల్‌సి తొండెపు దశరధజనార్ధన్, టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల సంయుక్త పాఠశాల, కళాశాలలో శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరంలో దంత, జనరల్ మెడిసిన్, రక్త పరీక్షలను కూడా నిర్వహించి బాలికలు 468 మందికి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు అందజేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శాన్ని అందిస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ఆర్తులను ఆదుకునే సేవా కార్యక్రమాలు కొనసాగించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఒక సేవా సంస్థ ద్వారా అద్భుతంగా సేవలు నిరంతరంగా కొనసాగించటం ప్రశంసనీయమని జనార్ధన్‌ను ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె లక్ష్మీ సుజాత, జయప్రద ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కట్లా వెంకటనరసింహారావు, ట్రస్టు ఆపరేటివ్ ఆఫీసర్ చాముండేశ్వరి, వెలమాటి చంద్రమౌళి, వైవిఎస్ రెడ్డి, డాక్టర్ సుదీప్తి, స్థానిక నేతలు గద్దె రాజ్యలక్ష్మి ,కానూరు కిషోర్, యానాల గోపీచంద్, గింజుపల్లి రమేష్, అమ్మనబోయిన రాణి, నెట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గాపురంలో జనసేన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుకు చెందిన భూమిలో శనివారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం అయ్యింది. ఇటీవల ఎఫ్‌లైన్‌కు దరఖాస్త చేసుకోగా దాదాపు 24 మంది 20 సెంట్ల భూమిని ఆక్రమించినట్లు తేలటంతో వారిని ఖాళీ చేయాలని ఉదయభాను కోరగా వారు నెల రోజుల గడువు కోరారు. గడువు ముగిసినా వారిలో స్పందన లేకపోవటంతో శనివారం ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టటంతో నివాసితులు అడ్డుపడ్డారు. తాము నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ నివాసాలు ఏర్పాటుచేసుకున్నామని ఇప్పుడు వెళ్ళిపోమంటే ఎక్కడికి పోవాలంటూ ప్రశ్నించారు. ఈవివాదం జరుగుతున్న సమాచారం తెలుసుకుని రెవిన్యూ సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అక్కడకు చేరుకున్నారు.

# గోమాతల మొర వినేదెవరు?

## గోశాలలో భారంగా సంరక్షణ

**తిరుపతి,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సకలదేవతాస్వరూపాలుగా భావించి గోమాతలను పూజించే హిందూ సాంప్రదాయంగా అనాదిగా వస్తోంది.ఇప్పుడు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని ఎస్వీ గోశాలలో గత కొంతకాలంగా నెలకొన్న అక్రమాలతో,గోవుల మరణాలతో గోమాతల మొర వినేదెవరనేది?ఇప్పుడు గోసంరక్షకులు, శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. గోశాలలో 3వేల వరకు పలు రకాల గోవులు ఉన్నాయి. వీటిల్లో 550వరకు నాణ్యమైన,ఉన్నతజాతి దేశవాళీ ఆవులు సాహివాల్, గిర్,కాంకీర్ జాతుల ఆవులు గుజరాత్,పంజాబ్, రాజస్థాన్ నుండి గోశాలకు తీసుకువచ్చారు. గోప్రేమికులు దాతలుగా వీటిని విరాళాల రూపంలో అందించారు. ఈ గోవుల నుండి రోజువారీగా 1,500లీటర్ల పాలు సేకరించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కైంకర్యాలకు వినియోగిస్తున్నారు. గోశాలలో గోవుల సంరక్షణకు 250మంది వరకు సిబ్బంది సేవలందిస్తున్నారు.అయితే ఇక్కడ గోవులకు ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం మూడుపూటలా పచ్చిగడ్డి, దాణా, పౌష్టికాహారమైన దాణా అందిస్తున్నారు. గోశాలలోనే దాణా తయారుచేసే యంత్రాలను నెలకొల్పారు. గతంలోనూ గోశాలలో వయోభారం, వ్యాధుల బారినపడి ప్రతినెలా గోవులు మరణించిన ఘటనలు ఉన్నాయి. అప్పట్లోనూ ఈ ఉదంతం వెలుగుచూడలేదు.పైగా దేశవాళీ ఆవుల పేరుతో గత ఐదేళ్ళలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ట్రస్ట్‌బోర్డు పెద్దలు కూడా స్వదేశీ ఆవులను తీసుకువచ్చి గోశాలలో సంరక్షణ చేస్తున్నారు. గత ఐదేళ్ళలోనూ ఆవులు మృతి చెందాయనేది ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు, గోశాల మేనేజర్ మీడియాకు అధికారికంగా లెక్కలు వెల్లడించారు. 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో 191 గోవులు మృతి చెందాయని వివరణ ఇచ్చారు. ఏటా 5వేలకోట్ల రూపాయలుపైగా వార్షిక బడ్జెట్ ఆదాయం ఉన్న టిటిడి ధార్మికసంస్థలో ప్రత్యేకంగా తిరుపతి,తిరుమలలోని గోశాలలో దేశీయగోవులు, ఇతర రకాల గోవుల సంరక్షణ భారంగా మారిందా?అనే అనుమానాలు కూడా ఇప్పుడు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగానే గోవులు మరణిస్తున్నా వాటికి అవసరమైన వైద్యం, మందులు ఎందుకు అందుబాటులో లేకపోతోందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. టిటిడి గోవుల సంరక్షణకు ప్రత్యేకంగా ఎస్వీ గోసంరక్షణట్రస్ట్ కూడా నిర్వహిస్తోంది. ఈట్రస్ట్‌కు గోప్రేమికులు, దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. దీనిద్వారా వచ్చే వడ్డీతో గోవుల సంరక్షణ మరింత సులభమే అవుతుంది. అయితే ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణలో లోపాలు ఏమిటన్నది ఇప్పుడు అందరిలోనూ నెలకొన్న అనుమానాలు. గోశాలలో ఉన్న గోవులు,దేశీయ జాతి ఆవులు ఆరోగ్యంగానే ఉన్నాయా?అనే సంశయం నెలకొంది. గోవులకు అందిస్తున్న దాణా కూడా నాసిరకంగా ఉందనేది విమర్శలు. గత ఐదేళ్లలో కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. గత ఐదేళ్లలో చనిపోయిన గోవుల వివరాలను కూడా నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి తీసుకోలేదు.

# 21 నుండి రైతు మహోత్సవం

## వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణలో రైతు మహోత్సవాన్ని నిర్వహించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్టు వ్యవసాయశాఖ సంచాలకుడు డాక్టర్ బీ గోపీ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఆయన వీటి వివరాలను తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని స్థానిక జీజీ కాలేజీ గ్రౌండ్స్‌లో 21న జరిగే మహోత్సవాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో సుమారు 150 స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు వెల్లడించారు. తెలంగాణతో పాటు, ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ఈ రైతు మహోత్సవ ప్రదర్శనలో ఉంచనున్నట్టు వెల్లడించారు.

# వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు. దాదాపు 90 శాతం మంది రైతులు వేరుశనగను మార్కెట్లో అమ్ముకోగా, ఆలస్యంగా సాగు చేసిన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పంటను తెచ్చారు. క్వాలిటీ బాగా లేదని రైతులకు ధర తగ్గిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వహకులు, దళారులు తెస్తున్న వేరుశనగకు మాత్రం ఫుల్ రేట్ చెల్లిస్తున్నారనే అరోపణలు ఉన్నాయి.

# ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

## టాప్ 20లో ఆరు ర్యాంకులు నారాయణకే సొంతం



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జెఇఇమెయిన్- 2025 ఫలితాలలో టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9 వంటి 10లోపు 2 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణినారాయణ, రమా నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో బణి బ్రత మాజీ 1వ ర్యాంకు, టి శివెన్ వికాస్ 9వ ర్యాంక్, సౌరవ్ 12వ ర్యాంక్, ఆర్చిస్మాన్ నంది 13వ ర్యాంక్, సన్నధ్య షరాఫ్ 19వ ర్యాంక్, ఆయుష్ సింఘాల్ 20వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9, 12, 13, 19, 20, 21, 22, 24, 25, 26, 36, 36, 45, 47, 59, 60, 67, 67, 80, 81, 84, 86, 87, 95 25 25 1000 5 165 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్లు తెలిపారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 2, 2, 2, 4, 4, 7, 7, 7, 7, 9, 9, 10 వంటి 10 లోపు 13 ర్యాంకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 94 ర్యాంకులు, 1000 లోపు 750 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3 సార్లు (2020, 2021, 2025) అలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌కి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 24 మంది ఉండగా, వారిలో 8 మంది (33శాతం) నారాయణ విద్యార్థులు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, పోటీరారని మరోసారి నిరూపించామన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 14.75 లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాయగా, వారిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అనుగుణంగా కేవలం 2.50 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు. ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300/300 మార్కులు సాధించిన విద్యార్థులు వారిలో ఒకరు తెలుగు రాష్ట్రాలకు చెందిన నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చండీగఢ్, తమిళనాడు, గుజరాత్, వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్) నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలవటం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు

## వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు.

### చేనేత చీరెలో మెరవనున్న అందగత్తెలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19: చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మిస్ వరల్డ్ పోటీదారులు చేనేత వస్త్రాలు ధరించేలా ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలలో చేనేత థీమ్ ప్రత్యేకంగా నిలువనున్నట్లు సమాచారం.

# అమెరికాను మళ్లీ గ్రేట్‌గా మారుస్తా..

## నా పని చేసుకోనివ్వండి: ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ షేర్ చేసిన ఫొటో మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.

దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను



గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను' అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని..చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తం చేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనేటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు. పలువురు నెటిజన్లు గార్సియాకు సంబంధించిన పాత చిత్రాలను పంచుకుంటూ.. ఆయన చేతివేళ్లపై 'ఎం-13' అక్షరాలు లేవని పేర్కొంటున్నారు.



# ఇటలీ జైళ్లలో 'ఏకాంత గదులు'

**రోమ్, ఏప్రిల్ 19:** ఖైదీలు ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందు ఇటలీ ప్రభుత్వం వీలు కల్పించింది. ఈ దేశంలో తొలిసారిగా ఓ జైలులో 'ఏకాంత గదుల'ను ఏర్పాటు చేశారు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ వెసులుబాటు కల్పించారు. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఈ ప్రత్యేక సదుపాయాన్ని శుక్రవారం నుంచి అందుబాటులోకి తెచ్చారు. దీనిపై ఖైదీల హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. 'ఏకాంత గదుల ఏర్పాటు మంచిదే. అయితే, దీన్ని వినియోగించుకునే ఖైదీల వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా చూసుకోవాలి' అని హక్కు ల కార్యకర్తలు చెబుతున్నారు.

తమ జీవిత భాగస్వాములు లేదా దీర్ఘకాల సహజీవన భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని, ఆ సమయంలో జైలు గార్డులు ఎవరూ అక్కడ ఉండకూడదు అని ఇటలీలోని కాన్స్టిట్యూషనల్ కోర్టు గతేడాది జనవరిలో తీర్పు వెలువరించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఈ చర్యలు చేపట్టారు. అయితే, ఈ తరహా సదుపాయం ఐరోపాలోని చాలా దేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉంది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్‌లోని కొన్ని జైళ్లలోనూ ఖైదీలకు ఏకాంత గదులు ఉన్నాయి.

ఐరోపాలోనే అత్యంత కిక్కిరిసిన జైళ్లు ఇటలీలోనే ఉన్నాయి. అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ దేశంలో 62 వేలమంది ఖైదీలు వివిధ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్నారు. జైళ్ల గరిష్ఠ సామర్థ్యం కంటే ఈ సంఖ్య 21 శాతం ఎక్కువ కావడం గమనార్హం. ఇక, గత కొంతకాలంగా ఖైదీల ఆత్మహత్య ఘటనలు పెరుగుతున్నాయి. మానసిక అనారోగ్యంతో పలువురు బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. ఖైదీలు తమ కుటుంబ సభ్యులకు ఎక్కువసార్లు ఫోన్ చేసుకునే వీలు కల్పించారు. తాజాగా భాగస్వాములతో ఏకాంతంగా కలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు.

# క్రిమియాపై రష్యా నియంత్రణకు సిద్ధమే..

## శాంతి ఒప్పందంపై అమెరికా సానుకూలం

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను గుర్తించడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రెండు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమలులోకి రానుంది. అందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఉక్రెయిన్, యూరోపియన్ అధికారులు పారిస్‌లో పరిశీలించారు. క్రిమియాపై రష్యా నియంత్రణ కొనసాగడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకూలంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. యుఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఈ ప్రతిపాదనపై ఫోన్‌కాల్‌లో చర్చలు జరిపారు.

ఈ శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సానుకూలంగా ఉన్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల పేర్కొన్నారు. యుద్ధాన్ని పూర్తి చేయడానికి ఇది ఓ మంచి అవకాశంగా ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు. రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. అయితే యుద్ధం ముగించడం సాధ్యం కాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని తెలిపారు. కాగా ఈ ఒప్పందంలోని పలు విషయాలపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

వచ్చే వారం లండన్‌లో యూరప్, ఉక్రెయిన్‌తో అమెరికా ఈ విషయంపై చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఐరోపా నేతలతో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి తొందరలోనే ఇది సాకారం కావచ్చని పేర్కొన్నారు. అమెరికా ఓ శాంతి ఒప్పందం ముసాయిదా తయారు చేసి ఐరోపా నేతలకు వెల్లడించగా.. వారి నుంచి సానుకూల స్పందనలు వచ్చినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. యుద్ధం ముగింపులో భాగంగా ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందానికి సంబంధించిన మెమోరాండం ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేశారు. కాగా రష్యానుంచి ఉక్రెయిన్ స్వాధీనం కర్స్క్ ప్రాంతాన్ని మాస్కో దళాలు తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టాయి. యుద్ధానికి ముగింపు పలకాలంటే కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, విదేశీ దళాలను ఉక్రెయిన్‌లోకి అనుమతించకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు రష్యాకు చెందుతాయని అంగీకరించడం వంటి డిమాండ్లను నెరవేర్చాలని రష్యా డిమాండ్ చేస్తోంది.

# బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత హత్య

## తీవ్రంగా స్పందించిన భారత్



**ఢాకా, ఏప్రిల్ 19:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై తాజాగా భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మైనారిటీల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బంగ్లాలో దినాజ్‌పూర్ భబేశ్‌చంద్ర మృతి ఘటన వేళ విదేశాంగ శాఖ స్పందన వచ్చింది. 'బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత భబేశ్ చంద్రరాయ్ కిడ్నాప్, దారుణ హత్య గురించి మా దృష్టికి వచ్చింది. ఆ ఘటన ఎంతగానో కలిచివేసింది. బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనారిటీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది ఇంకో ఘటన. గతంలో ఈ తరహా దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్షలేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ఘటనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎలాంటి సాకులు, వివక్ష లేకుండా మైనారిటీలను రక్షించే బాధ్యత ఈ తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని మరోసారి గుర్తుచేస్తున్నాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

ఉత్తర బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన భబేశ్ చంద్రరాయ్ (58)కు గురువారం సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ఇంట్లోనే ఉన్నానని భబేశ్ అవతలి వ్యక్తికి చెప్పారు. అరగంట తర్వాత నలుగురు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు నరబరి గ్రామంలో భబేశ్ తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కన్పించారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందారు. దుండగులు అతడిని తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై క్రమంగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కూడా స్పందించింది. పొరుగుదేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొంది. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

# ప్రధాని మోడీ సౌదీలో పర్యటన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 22, 23 తేదీల్లో సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు మోడీ ఆ దేశంలో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోడీ సల్మాన్ సహా ఇతర ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే రక్షణ సహకారంపైనా చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన 'మన బహుముఖ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, బలోపేతం చేయడానికి దోహదపడుతుంది. అంతేగాక వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

కాగా, 2016 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లడం ఇది మూడోసారి. గతంలో రెండుసార్లు ఆ దేశానికి వెళ్లారు.

ఆ తర్వాత 2023లో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ ఇండియాలో పర్యటించి జి-20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇరాన్, అమెరికాకలు పరోక్షంగా అణు చర్చలు జరుపుతున్నారు. అంతేగాక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ మోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# చెన్నైలో నటుడు బాబీ సింహా కారు బీభత్సం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏపిల్19:** తమిళ నటుడు బాబీ సింహా కారు ఈరోజు ఉదయం ఎక్కడుతంగల్ చెన్నై విమానాశ్రయం రోడ్డులో బీభత్సం సృష్టించింది. కారు ఇతర వాహనాలపైకి దూసుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆరు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కారు డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడమే ప్రమాదానికి కారణమని పోలీసులు వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఘటన జరిగిన సమయంలో నటుడు బాబీ సింహా కారులో లేరని పోలీసులు వెల్లడించారు.

# బుల్లెట్ తగిలి భారత్ విద్యార్థిని మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లిన భారతీయ విద్యార్థిని ఒకరు అక్కడ జరిగిన కాల్పుల్లో అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారు. అంటారియో ప్రావిన్స్‌లోని హామిల్టన్ నగరంలో బుధవారం సాయంత్రం ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధావా (21) అనే విద్యార్థిని, పనికి వెళ్లేందుకు స్థానిక బస్టాప్‌లో వేచి ఉన్నారు. అదే సమయంలో రెండు కార్లలోని వ్యక్తుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ హర్‌సిమ్రత్ ఛాతీకి తగిలింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు హామిల్టన్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను హుటాహుటిన



ఆసుపత్రికి తరలించారు. అ యితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెం దినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ కాల్పుల ఘటనతో హర్‌సిమ్రత్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమాయకురాలని పోలీసులు స్పష్టం చేశారు. రెండు వాహనాల మధ్య జరిగిన గొడవలో ఈ దుర్ఘటన జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి లభించిన వీడియో ఆధారంగా, నల్ల కారులోని ప్రయా ణికుడు తెల్ల కారుపై కాల్పులు జరిపినట్లు గుర్తిం చారు. ఘటన అనంతరం రెండు వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. హర్‌సిమ్రత్ రంధావా మృతి పట్ల టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.

హర్‌సిమ్రత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఘటనపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు హామిల్టన్ పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం తెలిసిన వారు లేదా డ్యాష్ కెమెరా ఫుటేజీ ఉన్నవారు తమను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## తండ్రి మృతదేహం వద్ద ప్రేయసిని పెళ్లాడిన తనయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** తమిళనాడు రాష్ట్రంలో ఓ యువకుడు తన తండ్రి మృతదేహం ఎదుట ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. కడలూర్ జిల్లా కవణైకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సెల్వరాజ్ కుమారుడు అప్పు లా చదువుతున్నాడు. అదే కాలేజీలో తనతో పాటు చదువుతున్న విజయశాంతిని ఇష్టపడ్డాడు. ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కానీ, జీవితంలో స్థిరపడ్డ తర్వాత వివాహబంధంలోకి అడుగుపెట్టాలని విషయం పెద్దలకు చెప్పారు. దాంతో ఇరువురి కుటుంబాలు భవిష్యత్‌లో వారి పెళ్లికి ఒప్పుకున్నాయి. అయితే, సెల్వరాజ్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. తన పెళ్లిని తండ్రి చూడాలనుకున్న అప్పు కనీసం ఆయన అంత్యక్రియల సమయంలో మృతదేహం ఎదుట పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. దీంతో తన తండ్రి ఆశీస్సులు పొందేందుకు అప్పు తన ప్రియురాలిని ఒప్పించి మరీ ఆమె మెడలో తాళి కట్టాడు. చావుకు వచ్చిన వాళ్లంతా తీవ్రమైన దు:ఖంలోనే అప్పు పెళ్లిని చూసి వారిని ఆశీర్వదించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ప్రియుడితో కలిసి భర్త హత్య..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** ఒక మహిళ టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడితో కలిసి అతడి గొంతునొక్కి హత్య చేసింది. మృతదేహాన్ని సీలింగ్‌కు వేలాడదీసి ఆత్మహత్య చేసుకున్నట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో అసలు విషయం తెలియడంతో మహిళ, ఆమె ప్రియుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫతేగంజ్‌లో నివసిస్తున్న కేహర్ సింగ్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. 25 ఏళ్ల రేఖతో 16 ఏళ్ల కిందట అతడికి వివాహం జరిగింది. వారికి నలుగురు పిల్లలున్నారు. కాగా, రేఖకు పింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. కేహర్ సింగ్‌కు ఇది తెలియడంతో ఏడాదిగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్తను హత్య చేసేందుకు రేఖ ప్లాన్ వేసింది. ఏప్రిల్ 13న ఆదివారం రాత్రి టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడు పింటూను తన ఇంటికి పిలిచింది. వారిద్దరూ కలిసి గొంతు నొక్కి కేహర్ సింగ్‌ను హత్య చేశారు. అనంతరం అతడి మెడకు తాడు బిగించి సీలింగ్‌కు వేలాడదీశారు. మరోవైపు సోమవారం తెల్లవారుజామున తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని రేఖ పెద్దగా ఏడుస్తూ పెడబొబ్బలు పెట్టింది. ఇరుగుపొరుగు వారు ఇది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. కేహర్ సింగ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, గొంతు నొక్కి అతడ్ని చంపినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. దీంతో భార్య రేఖను అదుపులోకి ప్రశ్నించారు. ప్రియుడు పింటూతో కలిసి భర్తను హత్య చేసినట్లు ఆమె ఒప్పుకున్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. హతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థులతో మద్యం తాగించిన ఉపాధ్యాయుడు

## సస్పెండ్ చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే గాడి తప్పుతున్నారు. మంచి, చెడుల విచక్షణ మర్చిపోయి ప్రవర్తిస్తూ ఉన్నారు. ఈ క్యాటగిరీ ఉపాధ్యాయులు పిల్లలకు చెడు అలవాట్లు నేర్పుతున్నారు. తాజాగా, ఓ గవర్నమెంట్ టీచర్ విద్యార్థులతో కలిసి మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే పిల్లలకు మందు కలిపి ఇచ్చాడు. చేసిన తప్పుకు శిక్షగా ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని కత్ని జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల



మేరకు.. లాల్ నవీన్ ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి కత్ని జిల్లా, కిర్హానీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం నవీన్ విద్యార్థులతో మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే గ్లాసులో మందు మిక్సింగ్ చేశాడు. పిల్లలతో మందు తాగించాడు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిల్లా వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. పిల్లలతో మందు సిట్టింగ్ వేసిన టీచర్‌పై విమర్శలు మొదలయ్యాయి. నెటిజన్లు తీవ్ర స్థాయిలో అతడిపై మండిపడుతున్నారు. ఆ వీడియో కలెక్టర్ దిలీప్ కుమార్ యాదవ్ దృష్టికి కూడా వెళ్లింది. సంఘటనపై ఆయన సీరియస్‌గా స్పందించారు. నవీన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ఓపీ సింగ్‌ను ఆదేశించారు. ఓపీ సింగ్ విచారణ జరిపిన అనంతరం.. నవీన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై ఓపీ సింగ్ మాట్లాడుతూ ఈ వీడియో అధికారుల దృష్టికి వచ్చింది. అతడ్ని లాల్ నవీన్ ప్రతాప్ సింగ్‌గా గుర్తించాము. వెంటనే ఉద్యోగం నుంచి తీసేశాము అని వెల్లడించారు.

## డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు చాకో అరెస్టు, బెయిల్



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకోను కేరళలోని ఎర్నాకుళం పోలీసులు డ్రగ్స్ కేసులో శనివారం అరెస్టు చేశారు. ఇటీవలే నాన్సి అనే మలయాళ నటి చాకోపై డ్రగ్స్‌కు సంబంధించిన ఆరోపణలు చేయడం తెలిసిందే. సినిమా సెట్‌లో చాకో డ్రగ్స్ సేవించేవాడని ఆ నటి ఆరోపించిన వెంటనే దీనిపై రంగంలో దిగిన ఎర్నాకుళం పోలీసులు శుక్రవారం ఆయన వుండే ప్రాంతానికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. అయితే ఆ సమయంలో ఆయన పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోగా శనివారం తిరిగి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యాడు. చాకోను ఎర్నాకుళం నార్త్ పోలీసులు అరెస్టు చేశారు. అ నంతరం చాకో కాల్ డిటేల్‌ను పరిశీలిస్తున్నారు. ఆయన సన్నిహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చాకోపై ఎన్‌డిపి ఎస్‌లోని 27, 29 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. చాకో వద్ద డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నదీ? లేనిది? తెలియరావడంలేదు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు. అయితే ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది.

# ఆడబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో దేశ ప్రజలకు చెప్పాలి

## మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో పట్టుబడ్డ రూ.500 కోట్లు ఎక్కడి నుంచి వచ్చా యన్న విషయంపై కేంద్రప్రభుత్వం దేశప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. మన్కీ బాత్తో చేస్తారో లేదా ఆలిండియా రేడియోలో చెప్తారో అది మీ ఇష్టమన్నారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో మాయవతి ఇంట్లో రూ. 5లక్షలు ఉంటే, సిబిఐ పట్టుకొని, కేసు పెట్టిందని గుర్తుచేశారు. ప్రస్తుతం జడ్జి ఇంట్లో దొరికిన డబ్బు ఎవరిచ్చారు? ఎలా బయట పడిందన్న విషయాలపై ఆరా తీయాల్సిన సిబిఐ, ఈడి, ఐటి, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిజేపి పాలనలో ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనార్టీలపై దాడులు, హత్యలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ హత్యను యాక్సిడెంట్‌గా మారుస్తున్నారని, ఆయన ఆల్కహాల్ తీసుకొన్నట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు. దేశమంతా ముస్లింలు ఆందోళనబాట పట్టారన్నారు. ఎస్సీలకు 15 శాతం, ఒబిసిలకు విద్య, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్సే దేనన్నారు. కర్నాటక ప్రభుత్వ తరహాలో తెలంగాణ, ఎపిలో ఎస్సి, ఎస్టిలకు 24శాతం, ఒబిసిలకు 15 శాతం ప్రభుత్వ కాంట్రాక్టు పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకపక్షం, ప్రతిపక్షం మధ్య వైషమ్యాలు దేశానికి మంచిది కాదని చింతా మోహన్ పేర్కొన్నారు. సమావేశంలో టిపిసిసి కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్‌పై 7 వికెట్ల తేడాతో గుజరాత్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టేబుల్ టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది. అంతకు ముందు గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ (37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులుచేసింది. ఓపెనర్లు అభిషేక్ పొరెల్(18), కరుణ్ నాయర్(31)లు మరోసారి శుభారంభం ఇచ్చి భారీ స్కోర్‌కు పునాది వేశారు. అయితే అర్షద్ ఖాన్ డేంజరస్ పొరెల్‌ను ఔట్ చేసి గుజరాత్‌కు బ్రేకిచ్చాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(28) ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. కరుణ్‌తో కలిసి వేగంగా ఢిల్లీ స్కోర్ బోర్డును నడిపిస్తున్న రాహుల్‌ను ప్రసిధ్ కృష్ణ ఎల్బీగా వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే నాయర్‌ను ఔట్ చేసి ఢిల్లీకి షాకిచ్చాడు. అయితే ట్రిస్టన్ స్టబ్స్(31)జతగా అక్షర్ పటేల్(39) రెచ్చిపోయాడు. వీళ్లిద్దరూ ధాటిగా ఆడడంతో ఢిల్లీ 10 ఓవర్లకు 3వికెట్ల నష్టానికి 105 రన్స్ చేసింది. రషీద్ ఖాన్‌ను ఉతికేసి వీళ్లు తలా ఒక సిక్సర్ బాదారు.

# ఆరెంజ్ ఆర్మీకి కఠిన పరీక్షే

## 7 మ్యాచ్‌లకే సీన్ రివర్స్

## ప్లే ఆఫ్స్‌కు పెరిగిన గ్యాప్

## హ్యాట్రిక్ ఫెల్యూర్స్‌తో సన్‌రైజర్స్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, 18వ సీజనులో ఇకపై హైదరాబాద్ జట్టు కఠినమైన మ్యాచ్‌లను ఎదుర్కోనుంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే మొత్తంగా ఏడు మ్యాచ్‌ల విజయంతో సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ బర్త్‌కి ఢోకా లేనట్లే. ఇప్పటి వరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ వాటిలో కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రస్తుత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ ఓటములను చవిచూడటంతో పేల వమైన నికర రన్ రేట్ 1.217తో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది.

దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నా మిగతా మ్యాచ్‌ల పరిస్థితి చూస్తే కఠిన పరీక్ష తప్పదు. కనీసం మిగిలిన ఐదు మ్యాచ్‌లలో విజయాలు సన్‌రైజర్స్‌కు అవసరం. మొత్తంగా ఆరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి నట్లే. అయితే, మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే 7 విజయాలతో బర్త్‌కి ఢోకా లేనట్లే. మూడు కంటే ఎక్కువ ఓటములు ఎదురైతే మాత్రం బ్యాగ్‌లు సర్దుకోవాల్సిందే. సన్ రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన 5 లీగ్ మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే, 18 పాయింట్లతో ఈసీజన్‌ను ముగిస్తుంది. ప్లే ఆఫ్ స్థానాన్ని దక్కిం చుకోవాలంటే ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచే అవకాశాలు ఉంటాయి. మొత్తంగా 6మ్యాచ్‌లను గెలవ డం ద్వారా సీజన్‌ను 16 పాయింట్లతో ముగిస్తుంది. దీంతో అర్హత సాధించడానికి బలమైన అవకాశం లభిస్తుంది. అదే 14 పాయింట్లు సాధిస్తే సన్ రైజర్స విధి నెట్ రన్ రేట్‌తో పాటు, ఇతర జట్లపై ఆధారపడి ఉంటుంది. టాప్ 4లోకి ప్రవేశించాలనే హైదరాబాద్ ఆశలు నిజం కావాలంటే, ప్రస్తుత నెట్ రన్ రేట్ 1.217 ను మెరుగుపరచడం కీలకం. ఆరెంజ ఆర్మీ మిగిలిన మ్యాచ్‌లలో ఆధిపత్యం చెలాయించి 12 పాయింట్లతో సీజన్ ముగించినా, నెట్ రన్ రేట్ బాగుంటే మాత్రం హైదరాబాద్ జట్టు సేఫ్ జోన్‌లో ఉన్నట్లే. ఇప్పటి నుంచి హైదరాబాద్ మూడు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఓడిపోతే ప్లే ఆఫ్ పోటీ నుంచి తప్పుకుంటారు. అత్యంత పోటీతత్వం ఉన్న ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అర్హత సాధించడానికి 10 పాయింట్లు సరిపోవు. సన్ రైజర్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్, కోల్‌కత్తా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు సొంత మైదానంలో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇవన్నీ గెలవాల్సిన మ్యాచ్‌లే.

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడి యంలో కావ్యమారన్ స్టాండ్స్‌లోఉండటం వల్ల జట్టులో ధైర్యం, ప్రదర్శన పెరుగుతుందని ఆశించినా, లాభం లేకపోయింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్‌లతో జరిగే కఠినమైన మ్యాచ్‌లు సన్ రైజర్స్ బ్యాటింగ్ లోతును పరీక్షి స్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిలో రెండింటిలో గెలిస్తే ఈక్వేషన్ మారిపోతుంది. పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ వంటి స్టార్ ప్లేయర్లతోపాటు కీలకమైన భారత ఆటగాళ్ళు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇస్తేనే వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయి.


## ఉప్పల్ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు

**హైదరాబాద్ (ఉప్పల్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏకు అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. గతంలో హెచ్‌సిఏ అధ్యక్షునిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించడంతో హెచ్‌సిఏకు అనుబంధంగా ఉన్న లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను అంబుడ్స్‌మన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా తన పేరును తానే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్‌మెన్ తెలిపింది. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని అంబుడ్స్‌మెన్ తీర్పు ఇచ్చింది. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏను అదేశిసించింది. టిక్కెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండోద్దని అంబుడ్స్‌మన్ తేల్చి చెప్పింది. ఉప్పల్ స్టేడియంలో నార్త్ పెవిలియన్ టెర్రస్ స్టాండ్‌కు గతంలో మహ్మద్ అజారుద్దీన్ పేరు పెట్టారు. 2019లో హెచ్‌సిఏ అధ్యక్షునిగా ఉన్న సమయంలో తన పేరుతో స్టాండ్ నిర్మించారు. డిసెంబర్ 7వ తేది 2019లో మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఇండియన్ ఉమెన్ లీగ్‌లో.. ఛాంపియన్‌గా ఈస్ట్ బెంగాల్ క్లబ్

**న్యూఢిల్లీ:** అఖిల బారత ఫుట్‌బాల్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ ఉమెన్ లీగ్ (ఐడబ్ల్యూఎల్)-2024-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఈస్ బెంగాల్ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో తెలంగాణ అమ్మాయి గగులోతు సౌమ్య కీలక పాత్ర పోసించింది. మిడ్‌ఫిల్టర్ పొజిషన్‌లో సౌమ్య మొత్తం 9 గోల్స్ సాధించి, 2024-25 సీజన్‌లోనే అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈస్ట్ బెంగాల్‌కు చెందిన ఫాజిలా ఇక్వాపుట్ (ఉగాండా) 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఎల్షాదాయ్ అచెమ్‌ఫోంగ్ (ఘనా) 10 గోల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో విదేశీ క్రీడాకారిణులు ఉన్నారు. కాగా ఈ ఏడాది జనవరి 10వ తేదీన మొదలైన ఈ ఉమెన్ లీగ్ ఈ నెల 18తో ముగిసింది. మొత్తం ఇందులో ఎనిమిది జట్లు డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో ఒక్కో జట్టుతో రెండు సార్లు చొప్పున తలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఈస్ట్ బెంగాల్ జట్టు నిర్ణీత 14 మ్యచ్‌లు ఆడి 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.